తెలంగాణ జాతీయ దినపత్రిక

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 41
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 18,జూలై,2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



## తలనొప్పిగా మారిన అసంతృప్తులు?

కరీంనగర్: తెలంగాణలో అధికార పార్టీకి అది కీలక అడ్డ. అలాంటి చోట.. నేతల మధ్య కీచులాట ఇప్పుడు తలనొప్పిగా మారింది. అరె!! పెద్దసారు పిలిచి మాట్లాడినా.. నాయకుల మధ్య సఖ్యత కుదరడం లేదంట. సొంత పార్టీనేతల పరస్పర ఆరోపణలు.. ప్రతిపక్షానికి ఆయుధంగా మారాయి. ఇంతకీ ఆ గొడవ జరుగుతోందెక్కడ? అసలు రచ్చకు కారణమేంటి?టీఆర్ఎస్‌లో ఇన్నాళ్లూ నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలు.. ఇప్పుడు రోడ్డున పడ్డాయి. మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్ మధ్య గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయి. మొన్నటి వరకూ అంతర్గతంగా ఉన్న ఈ ఇద్దరు నేతల విభేదాలు.. ఒక్కసారిగా బహిర్గతం కావడం పార్టీ వర్గాల్ని కలవరపెడుతోంది. రెండోసారి రవీందర్ సింగ్‌కు మేయర్ పదవి లభిస్తుందని అంతా భావించినా.. చివరి నిమిషంలో సునీల్ రావును పేరును ఖరారు చేసింది గులాబీ హైకమాండ్. పదవి దక్కని కోపంతో.. కొంతకాలం ముఖ్య నేతలకు దూరంగా జరిగారు రవీందర్ సింగ్. ఆ తర్వాత మెల్లమెల్లగా రాజకీయాల్లో దూకుడు పెంచారు.



## కేంద్రం ఆర్డినెన్స్‌పై పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి సూచిస్తాం సుప్రీంకోర్టు

ఢిల్లీ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలోని తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ ఆప్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. ఆర్డినెన్స్ రాజ్యాంగ బద్ధతపై కేజ్రీవాల్ సర్కారు పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్ రాజ్యాంగ ధర్మాసనానికి సూచించనున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంటూ.. వాదనలు వినేందుకు కేసు విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. అయితే, ఢిల్లీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టు ధర్మాసనం సూచనలను వ్యతిరేకిస్తూ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరపున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహత వాదనలు వినిపించారు. మరోవైపు డీఈఆర్‌సీ (ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్) విషయంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జీ), ముఖ్యమంత్రి కలిసి కూర్చుని డీఈఆర్‌సీ చైర్‌పర్సన్ పేరుపై నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.



## తెలంగాణలో బలం పుంజుకుంటున్న కాంగ్రెస్

### -హస్తం వైపు చూస్తున్న పలువురు కీలక నేతలు!
### -బీఆర్ఎస్‌పై బీజేపీ మెతక వైఖరే కారణం

హైదరాబాద్ : బీజేపీలో అసంతృప్తులు పర్వం కొనసాగుతోంది. బీజేపీలో చేరిన ఉద్యమకారులంతా తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. మొన్నటికి మొన్న మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్.. నిన్న రవీంద్రనాయక్.. నేడు జిట్టా బాలకృష్ణా రెడ్డి. ఇలా చెప్పుకుంటూ వెళ్తే రోజురోజుకూ లిస్ట్ పెరుగుతోంది తప్పితే తగ్గడంలేదు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో పనిచేసిన నేతలంతా అక్కడి విధివిధానాలు నచ్చక, అవమానాలు భరించలేక ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడారు. ప్రత్యామ్నాయంగా ఉన్న కాషాయ పార్టీ వైపునకు వారంతా మళ్లారు. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ కావడంతో ఒక్కొక్కరుగా పార్టీ నుంచి వెళ్లాలని చూస్తున్నారు.



## రాజకీయాలు పక్కనపెట్టి.. కూర్చుని మాట్లాడుకోండి

### కేజ్రీ, ఎల్జీలకు సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ: ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకం విషయంలో ఆ రాష్ట్ర సీఎం కేజ్రీవాల్, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా మధ్య చాన్నాళ్ల నుంచి ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఓ పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆ ఇద్దరికీ సూచన చేసింది. రాజకీయాలను పక్కనపెట్టి, కలిసి కూర్చుని మాట్లాడుకోవాలని కోర్టు తన ఆదేశాల్లో తెలిపింది. బ్యూరోక్రాట్ల నియామకం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను ఆమ్ ఆద్మీ సర్కార్ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు అధిపతి లేరని వేసిన పిటీషన్‌ను ఇవాళ సుప్రీం విచారించింది. సీఎం కేజ్రీ, ఎల్జీ సక్సేనా కూర్చుని మాట్లాడుకుంటే, డీఈఆర్సీకి ఓ వ్యక్తిని నియమించవచ్చు అని కోర్టు చెప్పింది. కోర్టు ఇచ్చిన సూచన తమకు సమ్మతంగానే ఉన్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ తరపున వాదిస్తున్న సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే తెలిపారు. డీఈఆర్సీ చైర్‌పర్సన్‌ను నియమించడమే తమ ఉద్దేశమని, కానీ ఆ సమస్య లోతుల్లోకి వెళ్లలేమని, ఏదేమైనా సీఎం, ఎల్జీలు కుర్చుని ఈ సమస్యను పరిష్కరించాలని కోర్టు పేర్కొన్నది. ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సీనియర్ అడ్వటే అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. అయితే ఢిల్లీలో నియామకాల విషయంలో తెచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లును వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు తన అఫిడవిట్‌లో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. మళ్లీ గురువారం ఈ కేసులో తదుపరి విచారణ చేపట్టనున్నారు.




## చంద్రబాబు వారసుడు రేవంత్

### మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, : వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలపై తెలంగాణ రైతాంగం మండిపడుతోంది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతు సభలు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో ఓబులాయపల్లి లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు సభ నిర్వహించారు. ఈ రైతు వేదిక సాక్షిగా ఓ వృద్ధురాలు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగింది. రేవంత్..! జాగ్రత్త..! రైతుల జోలికి వస్తే బడితె పూజ తప్పదు. 3 గంటల కరెంటంటే ఈ కర్రతో కొడుతా బిడ్డా అని రేవంత్ రెడ్డిని వృద్ధురాలు దేవమ్మ హెచ్చరించింది. వ్యవసాయా నికి 3 గంటల కరెంట్ సరిపోదని వృద్ధురాలు తేల్చిచెప్పింది. 3 గంటల కరెంట్ సరిపోతదన్న కాంగ్రెసోళ్లకు ఓటేయం అని చెప్పింది. అన్నదాతలను అవమానించిన కాంగ్రెస్ మాకొద్దు.. బీఆర్ఎస్‌కే ఓటేస్తాం అని దేవమ్మ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకరానికి 3 గంటలు కరెంటు చాలంటూ, వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడికి రేవంత్‌రెడ్డి అసలైన వారసుడిగా మారారని విమర్శించారు. రేవంత్ ఎంఎల్ఏగా ఉన్నప్పుడు ఉచిత కరెంటు ఉత్త కరెంటు అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ లేదు, ఎవరైనా చనిపోతే స్నానాలు చేద్దామంటే కూడా నీళ్లు ఉండటం లేదని నాడు ఎంఎల్ఏగా ఉండి రేవంత్ రెడ్డి మాట్లాడారని, పార్టీ మారంగనే మాట మార్చిండని విమర్శించారు.



## ఉత్తరాదిలో భారీ వర్షాలు.. తమిళనాడులో నిలిచిన 75 వేలకుపైగా ట్రక్కులు

సేలం: ఉత్తర భారత దేశంలో వానలు దంచికొడుతున్నాయి. ఎక్కడ చూసినా నదులు, కాలువలు, వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వరదల ధాటికి పలు రాష్ట్రాల్లో రోడ్లు కొట్టుకుపోయాయి. ఇక ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌ల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో ఉత్తర భారతంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన వేలాది ట్రక్కులు తమిళనాడులో నిలిచిపోయాయి. సజ్జలు, కొబ్బరి కాయలు,స్టార్చ్, ఔషధాలలో ముడి పదార్థాలుగా ఉపయోగించే వస్తువులు, పటాకులు, బట్టలు, ఇనుము ఉక్కు లోడ్లతో కూడిన 75 వేలకుపైగా ట్రక్కులు తమిళనాడు లోని వివిధ పట్టణాలు, నగరాల్లో ఆగిపోయాయి.



## ఐలాండ్‌ల అభివృద్ధిపై బల్దియా ప్రత్యేక నజర్

### -4 కోట్లతో 13 జంక్షన్ల అభివృద్ధి
### -నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి
### అధికారులకు మంత్రి గంగుల ఆదేశం

**కరీంనగర్, జూలై 17 :** కరీంనగర్ పట్టణాన్ని ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు గంగుల కమలాకర్ వెల్లడించారు. సోమవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జంక్షన్ల అభివృద్ధిపై , నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్,కార్పొరేటర్లు ,మున్సిపల్ అధికారులతో మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ నగరవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణన్ని కల్పించే విధంగా ఆధునిక డిజైన్లతో 13 కొత్త ఐలాండ్ల నిర్మాణలు చేపడుతున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత కరీంనగరాన్ని 2వ అతిపెద్ద నగరం గా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో ముం దుకు సాగుతున్నామని, కరీంనగరా న్ని పరిశుభ్రమైన,ఆహ్లాదకరమైన ,ఆరోగ్యవం తమైన గొప్ప నగరంగా తీర్చిదిద్దాల న్నదే మా ధ్యేయమని అన్నారు.

## ప్రజానాడి






## నిరసన వ్యక్తం చేయడం రాజ్యాంగ హక్కు

తిరుపతి, : నిరసన వ్యక్తం చేయడం రాజ్యాంగపరంగా ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. సోమవారం తిరుపతి వచ్చిన ఆయన విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఎవరికి ఇబ్బంది లేకుండా, ఆయుధాలు లేకుండా నిరసన చేయవచ్చునని అన్నారు. ఢిల్లీ రాంలీలా మైదానంలో నిరసన కేసు విషయంలో సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనసేన కార్యకర్త కొట్టే సాయి హుందాగా వ్యవహరించే వ్యక్తి అని.. ఆయన్ని పిలిపించి పోలీసులు కొట్టారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ ఉన్నవారని, మచిలీపట్నంలో జరిగిన బహిరంగ సభలో జాతీయ గీతాన్ని ఆలాపన చేసి ఆరు లక్షల మంది జాతీయ గీతం వినేటప్పుడు క్రమశిక్షణతో నడుచుకున్నారని చెప్పారు.




జనసేన కార్యకర్తపై దాడి ప్రాథమిక హక్కులపై దాడి
సిఐ అంజూయాదవ్ తీరుపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం
ఎస్పీ పరమేశ్వర రెడ్డికి ఫిర్యాదు చేసిన జనసేనాని

# బిబి రాజ్ పల్లె బిఆర్ఎస్ గ్రామ పార్టీ అనుబంధ కమిటీల, యూత్ కమిటీ సమావేశం



**గొల్లపల్లి జులై 17 (ప్రజామంటలు):** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల ప్రకారం బిబి రాజ్ పల్లె గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బలభక్తుల కిషన్ మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం భారీ ఎత్తున పాల్గొన్నారు . ఇందులో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ తిరుపతి, సర్పంచ్ వసంత తిరుపతి, ఎంపిటిసి గోలి గంగారెడ్డి, ఉప సర్పంచ్ రాజేందర్, గ్రామ యూత్ అధ్యక్షులు రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బోల్లం రమేష్, చందోలి పాక్స్ చైర్మన్ గాదే వెంకట మాధవరావు, ఆత్మీయులు గ్రామ పెద్దలు ఆత్మ చరణ్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ ఓరుగంటి అశోక్ రావు, మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య, మండల యూత్ కన్వీనర్ రామచంద్ర రెడ్డి, మండల్ యూత్ ఉపాధ్యక్షులు మాటేటి తిరుపతి, కడబండ సుధాకర్, బోయబోతు గంగాధర్, మాజీ ఎంపిటిసి రమ గంగరాజం, కల్లూరి నాగరాజు, గ్రామ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు యూత్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ్ దివస్ తెలంగాణ రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలు

## టిఆర్ఎంఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి



**జనగామ జూలై 16 (ప్రజామంటలు):** కార్గిల్ విజయ దివాస్ పై విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించి నగదు పారితోషికం బహుమతిగా అందజేసి ప్రశంసాపత్రం ఇస్తామని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనిక సమాఖ్య (టిఆర్ఎంఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి తెలిపారు. సోమవారం జనగామలో జరిగిన మాజీ సైనిక సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.... నేనే సైనికుడి నైతే అనే అంశంపై 20 నుండి 25 సంవత్సరాల వయసు కలవారు, దేశ రక్షణలో సైనికుని పాత్ర అనే అంశంపై 15 నుండి 19 సంవత్సరాల నిండిన వారు, కార్గిల్ యుద్ధం అనే అంశంపై 10 నుండి 14 సంవత్సరాల వయసులో ఉన్నవారు, జై జవాన్ జైకిసాన్ అనే అంశంపై 5 నుండి 9 సంవత్సరాల వయసు గలవారు చిత్రలేఖనంలో పోటీలలో పాల్గొనవచ్చని అన్నారు. చిత్రలేఖనం పోటీలో పాల్గొని వేసిన చిత్రాలపై విద్యార్థిని విద్యార్థులు తమ తమ కాలేజీ, స్కూల్ ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయుల సంతకం చేసి స్కూల్ స్టాంపు విధిగా వేయించాలన్నారు. అలాగే డెట్ ఆఫ్ బర్త్ జిరాక్స్ ప్రతిపై కూడా ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయుల తప్పనిసరిగా సంతకం చేసి, డ్రాయింగ్ సీట్ పై వేసే చిత్రాలకు జత చేసి పంపాలన్నారు. బిట్ల సంపత్ నేత కేరాఫ్, సంపత్ రెడ్డి రెడ్డి సంఘం, కడిపికొండ, హన్మకొండ జిల్లా పేర ఈనెల 22 వరకు పోస్ట్ లో పంపాలని కొరారు. ఎలాంటి సమాచారం కావాలన్న ఈనంబర్ 8328045552 కు సంప్రదించవచ్చునని వివరించారు. ఎంపిక చేసిన చిత్రాలలో మొదటి బహుమతిగా 3 వేలు, ద్వితీయ బహుమతిగా 2వేలు నగదు పారితోషికం ఇస్తామని, 50 వరకు ఉత్తమ చిత్రలేఖనాలకు ప్రశంసపత్రాలు ఇస్తామన్నారు. ఈనెల 26న హన్మకొండలో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగినవారు పాల్గొని ప్రతిభను కనబర్చాలని డాక్టర్ బిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైనిక్ బోర్డు మెంబర్, తెలంగాణ రాష్ట్ర మాజీ సైనిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి దండ్యాల కరుణాకర్ రెడ్డి, జనగామ జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు చిర్ర రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి అరవిందచార్యులు, సంఘ ఉపాధ్యక్షుడు సయ్యద్ యూసుప్, వనమాల సోమయ్య, పల్లా జయపాల్ రెడ్డి, వై. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో అమ్మవారికి శాకాంబరి కార్యక్రమం



**జనగామ జూలై 17 (ప్రజామంటలు):** జనగామ పట్టణం 27 వార్డు లోగల శ్రీ ఉప్పలమ్మ సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆషాడమాసం చివరి రోజు అమ్మవారికి " శాకాంబరి" కార్యక్రమం ఘనంగా నిర్వహించి దేవాలయం పూజారి వారణాసి పవన్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. 400 మందికి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ఈవోవంశీ, లింగయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్, బుచ్చిరెడ్డి, ఠాకూర్, రవి, మహేష్, భరత్ సురేష్, ప్రసాద్, శ్రీనివాస్ మహేష్, స్వామి, విజయ్, శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.




జనగామ పట్టణ ఎస్.ఐ. గా స్వీకరించిన మాచర్ల శ్వేత బాధ్యతలు



అమెరికా పర్యటన నుండి తిరిగి వచ్చిన పంచాయితీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, కొత్తగా వచ్చిన డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రవి రాథోడ్, నియోజకవర్గ ఇన్చార్జి నవీన్ కుమార్.

# అన్ని గురుకుల పాఠశాలల్లో ఏక రూపపాలన అమలు చేయాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి




**హనుమకొండ జూలై 17 ( ప్రజామంటలు):** జిల్లాలో నేడు తెలంగాణ టిఎస్ యూటిఫ్ వరంగల్ మరియు హనుమకొండ జిల్లా శాఖల ఆధ్వర్యంలో వివిధ యజమాన్యాల గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఆందోళనలో భాగంగా జిల్లా స్థాయి నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు హాజరైన టిఎస్ యూటిఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. సోమశేఖర్, ఐక్య గురుకుల కన్వీనర్ డి. ఎల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ..... గురుకుల పాఠశాలలో ఒక్కో సొసైటీలో ఒక్కోరకమైన పరిపాలన ఉండడం, అజమాయిషి ,బోధనా సమయాలు వేర్వేరుగా ఉండటం వల్ల గురుకుల ఉపాధ్యాయులపై నిరంతర మానసిక ఒత్తిడి ఉంటున్నదని తక్షణమే అన్ని గురుకులాల్లో ఏక రూపపాలన అమలు చేస్తూ, ఉపాధ్యాయులకు భోదనేతర పనులు అయిన వార్డెన్, కేర్ టేకర్,హౌస్ మాస్టర్ లాంటి పనులను మినహాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో బదిలీలు పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని, ఉపాధ్యాయుల అధిక సమయాలు విధి నిర్వహణ చేస్తున్నందువలన పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ పోస్టులను గ్రేడ్ వన్ గా అప్గ్రేడ్ చేయాలని ప్రిన్సిపాల్ నియామకాల్లో 100% ,జేఎల్, పిజిటి నియామకాల్లో 70% ఇన్ సర్వీస్ పదోన్నతుల కోటగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. సోమశేఖర్ మాట్లాడుతూ.... కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వడంతో పాటు 12 నెలల వేతనం చెల్లించాలని, పిఓ 2018 కనుగుణంగా ఉపాధ్యాయుల గ్రీవెన్స్ అన్నింటిని సానుకూలంగా పరిష్కరించాలని, ఆదివారం పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ వర్తింపజేయాలని, 2007లో రెగ్యులరైజ్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసు, పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ ,ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం. సదాశివరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండెం రాజు జిల్లా కార్యదర్శిలు మేకిరి దామోదర్, డి. కిరణ్ కుమార్ , సి. సుజన్ ప్రసాద్, పి. కుమారస్వామి, పాక శ్రీనివాస్, ఎండి స్టాలిన్, లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, బి. వెంకటేశ్వరరావు, వివిధ యజమాన్యాల గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు టి చంద్రశేఖర్, కే అశోక్, బి రాజ్ కుమార్, పి. ప్రభాకర్, ఎండి రహీం, బి. భాస్కర్, రాజు, బి. యాదగిరి , ఎం. స్వప్న, పి.టెన్సింగ్, కె. నిఖిలేశ్వర్, కె.సాధన, ఎస్ .లత,రాజు, శ్రావణ్ కుమార్, టి. లింగమూర్తి, జీ. శ్రీనివాస్ , డి. నవీన్ కుమార్, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. తమ డిమాండ్ల సాధనలో భాగంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది "బిక్షాటన చేసి నిరసన" తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ జీతాలు పెంచాలని, పనిచేసే సమయం తగ్గించాలని డిమాండ్ చేశారు. పాల్గొన్న సాంబారి కృష్ణమూర్తి, రాం నారాయణ, రామచంద్రం, అక్తర్, పలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం



**జనగామ జూలై 17 (ప్రజామంటలు):** ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా తొమ్మిది సంవత్సరాలలో గిరిజనులు ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించలేదని, సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది తప్ప సెలవుదినంగా ఎందుకు ప్రకటించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ఎమ్మెల్యేలకు మంత్రులకు కలెక్టర్ లకి ఎన్నోసార్లు మెమోరాండం ఇచ్చి వేడుకున్నా కూడా ఇప్పటివరకు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సెలవు దినంగా ప్రకటించి గిరిజన ఎంప్లాయిస్ కి అండ్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



**జనగామ జూలై 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని నాగులమ్మ గుడి జనగామ జిల్లాలో ఏకైక నాగులమ్మ గుడిగా ప్రసిద్ధి చెందిందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. నాగులమ్మ గుడి ధర్మ కర్తలైన శింగరం చంద్రయ్య, గోధుమల సోమయ్య, గోధుమల వెంకటయ్య ఆహ్వానం మేరకు సోమవారం పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి, నేలపోగుల సందీప్ తో కలసి నాగులమ్మ కుంట, బయ్యన్న వాగు రిజర్వాయర్ లో కలిసిన కూనారెడ్డి కుంట పరిసరాలలోని పాటిగడ్డను పరిశోధించారు. నాగులమ్మ గుడి ప్రాంగణంలో సూర్యుడి విగ్రహం గుర్తించారు. గతంలో స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామం లోని నాగులమ్మ గుడి వద్ద సూర్యుడి విగ్రహమును గుర్తించారు. నాగులమ్మ కుంట కట్ట మొదట్లో కట్ట కింద మరో శిథిల దేవాలయ పునాదులు గుర్తించారు. కట్టపై ఉన్న పూర్వపు నాగులమ్మ గుడికి అర ఫీట్ మందం, సుమారుగా మూడు మీటర్ల పొడవుతో ఉన్న రాళ్లను ఉపయోగించారు. కట్ట కింద వున్న గుడి కొలతలు ఇంచు మించుగా ఇలాగే ఉన్నాయి. ఇవి ఒక గది వలే నిర్మించబడినవి. కట్ట కింది దేవాలయ శిథిలాలలో నలుచదరంగ ఉన్న రాయికి దీర్ఘ చతురస్రాకారంలో తొలిచిన రంధ్రము ఉన్నట్లు గుర్తించారు. ఈ రాయి సగ భాగం మాత్రమే ప్రస్తుతం ఉంది. ఇప్పగుడెం ఆలయానికి పై నుండి వెలుతురు పడేలా రంధ్రము ఉంది. దీనిని బట్టి కొడకండ్ల లోని చెరువులో ఉన్న ఆలయ శిథిలాలు సూర్య దేవాలయానికి చెందినవై ఉండవచ్చునని పరిశోధకుడు అభిప్రాయపడినాడు. నాగుల పంచమి, నాగుల చవితి రోజున ఈ ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. గతంలో గ్రామంలోని బయ్యన్న గుడిలో ఎంతో అరుదైన బృహద్ శిలా యుగం నాటి మానావాకృత శిల్పంను గుర్తించారు. పురావస్తు శాఖ ఈ ఆలయాన్ని రక్షించడానికి,గ్రామ చరిత్రను వెలుగులోకి తీసుకు రావడానికి చర్యలు తీసుకోవాలని పరిశోధకుడు డిమాండ్ చేశారు.

# జులై 23 హుజురాబాద్ సభకు తరలి రావాలి

## డీడీఎన్ అర్చక సంఘ ఆత్మీయ సమ్మేళనం



**కోరుట్ల టౌన్ జులై 17 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం రాఘవపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం దూప, దీప నైవేద్య సంఘ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమములో అర్చక వెల్ ఫేర్ బోర్డు సభ్యులు జక్కా పురం నారాయణ స్వామి, డీడీఎన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చారీ మరియు జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు మహేంద్ర చారీ, అల్వాల ఆత్మరాం శర్మ లు మాట్లాడుతూ డీడీఎన్ అర్చక సంఘం ప్రారంభించి 17 సంవత్సరాలు అవుతుందని అప్పటినుండి రాష్ట్ర అర్చక ఉద్యోగ జెఏసీ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ మార్గ దర్శనంలో అప్రతి హతంగా సంఘాన్ని ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ అర్చకుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారిని ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. అర్చకులు అందరూ కలసి కట్టుగా ఐకమత్యంతో ఉంటేనే మన సమస్యలను పరిష్కరించుకోగలమని ఈ నెల 23 (ఆదివారం) హుజురాబాద్ లో జరిగే బ్రాహ్మణ, అర్చక సమావేశానికి తరలి వచ్చి మన సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘ సహాయ కార్య దర్శి, కోశాధికారి దేశ్ ముఖ్ ఫణీంద్ర శర్మ, చెరుకు శ్యామ్ శర్మ, అర్చకులు చింత సునీల్, సతీష్ శర్మ, మరియు వివిధ మండలాల భాద్యులు పాల్గొన్నారు.

# రాయికల్ కు రాత్రి బస్సు నడిపించండి

## ఆర్టీసీ డిఎం ను కోరిన జనసేన నేత జనార్దన్



**జగిత్యాల జులై 17 ( ప్రజామంటలు):** రాయికల్ మండల కేంద్రంగా 90 గ్రామాలకు అనుసంధానం ఉందని రాత్రి వేళల్లో, ఉదయం వేకువ జామున ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ జగిత్యాల ఆర్టీసీ డిఎం కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. సోమవారం రాయికల్ గ్రామస్తులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న అంశంలో జగిత్యాల జనసేన నాయకులను సంప్రదించారు. ఈ సందర్భంగా స్పందించిన బెక్కం జనార్దన్ రాయికల్ మండల కేంద్రానికి రాత్రి వేళల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ ఆపరేటర్ల దోపిడీ పెరిగిందన్నారు. ప్రజల అవసరాన్ని బట్టి ఆటో డ్రైవర్లు, టాటా ఏసీ వాహన నిర్వాకులు తాము అడిగినంత ఇస్తేనే ప్రజలను రాయికల్ కు తరలిస్తున్నారన్నారు. ఇలాంటి నేపథ్యంలో గతంలో ఆర్టీసి ద్వారా కంట్రోలర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఆర్టిస్ సేవలను అందించారని అదే తరహాలో రాయికల్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆర్టీసీ డిఎం వెంకట నర్సప్ప స్పందించాలని వెంటనే రాత్రి వేళల్లో, వేకువజామున ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బెక్కం జనార్దన్ కోరారు. ఆయన వెంట రాయికల్ మండల అధ్యక్షులు కాసాయని మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి బత్తిని బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొద్దుల శివకుమార్, సెక్రటరీ అల్లే కార్తిక్, సుదర్శన్, మహేష్ తోపాటు పలువురు ఉన్నారు.

# సంజయ్ నగర్ వాటర్ పౌంటెన్ పూర్తి చేయడంలో నిర్లక్ష్యం ఎందుకో?!

## సీపీఐ నేత మంగళంపల్లి జనార్ధన్



**జనగామ జూలై 17 (ప్రజామంటలు):** [illegible] పూర్తి కాలేదని, ఎందుకంతా నిర్లక్ష్యం అంటూ సీపీఐ నేత మంగళంపల్లి జనార్ధన్ విమర్శించారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. నాలుగు వార్డుల ప్రధాన కూడలిలో ఈ నిర్మాణం అసంపూర్ణంగా ఉండటంతో పారిశుద్ధ్యం పడకేసిందని అన్నారు. మోరీల నుండి దుర్గంధం రావడం వల్ల ప్రజలకు యిబ్బందిగా ఉందన్నారు. పట్టణ సుందరీకరణలో జరుగుతున్న నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ అధ్వర్యంలో ఆందోళన చేపడతామని జనార్ధన్ హెచ్చరించారు.



జగిత్యాల శాతవాహన యూపిఎస్, వాణీ నగర్ లో తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా వేషధారణలతో జరిగిన బోనాల పండుగ. స్థానిక పోచమ్మ గుడికి వెళ్ళి బోనాలు సమర్పించిన విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిరాళ్ళు



జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామి సోమవారం

# సంపాదకీయం

## కార్పొరేట్ల గుప్పెట్లోకి సహకార డెయిరీలు..

మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం వాగ్దానం చేసిన సహకార సమాఖ్య వాదం బలవంతపు సమాఖ్య వాదంగా మారిపోయింది. 2019 నుంచి జరిగిన సంఘటనలను పరిశీలిస్తే గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ అమూల్ డెయిరీ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ద్వారా ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడి ప్రవేశిస్తున్న క్రమం బిజెపి సహకార ఫెడరలిజం అసలు రంగు బయట పెడుతుంది. కొత్తగా మోడీ సర్కారు కేంద్రంలో సృష్టించిన సహకార మంత్రిత్వశాఖకు ఇన్‌ఛార్జిగా ఉన్న హెూం మంత్రి అమిత్‌షా, కర్ణాటకలోని మాండ్యాలో పర్యటిస్తూ గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ డెయిరీ అమూల్‌లో కర్ణాటక రాష్ట్ర సహకార డెయిరీ నందినిని విలీనం చేయాలన్న ఉద్దేశాన్ని బహిరంగపరిచారు. షా ప్రకటనపై కర్ణాటకలో రైతులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నుంచీ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. బిజెపి రాజకీయంగా ఒంటరిపాటుకు గురైంది. దాంతో కర్ణాటక బిజెపి ముఖ్యమంత్రి బొమ్మరు వివరణిస్తూ దేశంలోనే అతిపెద్ద సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలైన అమూల్, నందిని మధ్య సహకారం కోసం షా పిలుపునిచ్చారన్నారు. విలీనం ప్రతిపాదన లేదన్నారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 5న అమూల్ తన ట్విటర్‌లో బెంగళూరు నగరంలో అమూల్ పాలు, పెరుగును ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించి మరోమారు అమూల్- నందిని విలీనంపై చర్చను లేవదీసింది. అమూల్‌లో నందినిని విలీనం చేయడం, లేదంటే కర్ణాటకలో నందినికి సమాంతరంగా అమూల్ నెట్‌వర్క్‌ను చొప్పించడం ద్వారా స్థానికంగా నందినిని ధ్వంసం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని ఇప్పుడు కర్ణాటక ప్రజలు నమ్ముతున్నారు. ఈ నమూనాను తతిమ్మా రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి కేంద్రం అడుగులేస్తోంది. కర్ణాటక రాష్ట్రం గుజరాత్ రాష్ట్రానికి ఆనుకొని లేదు. గుజరాత్, బెంగళూరు మధ్య పాల రైళ్లు కూడా లేవు. కర్ణాటక మార్కెట్‌లో చాలా కాలంగా ఉన్న ప్యాకేజి, ప్రాసెస్ చేసిన పాల ఉత్పత్తులు ఉండగా, బెంగళూరు మార్కెట్‌లో తాజా అమూల్ పాలు, పెరుగు అమ్మకాలపై స్థానిక సహకార డెయిరీలలో భయాలు కలుగుతున్నాయి. ఇది అమిత్‌షా నేతృత్వంలోని సహకార మంత్రిత్వ శాఖ నిజమైన ఉద్దేశాల గురించి తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒక సహకార సంస్థను మరొక సహకార సంస్థ కబళించడం సహకార స్ఫూర్తికి విరుద్ధం. కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వంకానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకానీ అమూల్, నందిని విషయంలో బహిరంగంగా చెప్పేవాటి కంటే దాచిపెట్టేవే ఎక్కువ. కర్ణాటక బిజెపి ప్రభుత్వం నందినికి అనుకూలమనడం కేవలం నటన మాత్రమే. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బ్రాండ్ పేరు నందిని. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో అత్యంత శక్తిమంతమైన యూనియన్లతో ఏర్పడ్డ ఫెడరేషన్. దాదాపు 25 లక్షల మంది రైతులు ఉపాధి పొందుతున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల టర్నోవర్ నమోదు చేసింది. దేశంలో అమూల్ తర్వాత నందిని మాత్రమే పెద్ద టర్నోవర్ కలిగి ఉంది. ఆ ఏడాది అమూల్ టర్నోవర్ రూ.65 వేల కోట్లు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం దేశంలో రూ.15 లక్షల కోట్ల పాల వ్యాపారం జరుగుతోంది. దీనిలో 10 శాతం మాత్రమే వ్యవస్థీకృత రంగంలో ఉంది. పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడి ప్రవేశించేందుకు అనుకూలంగా ఉండే సరికొత్త మోడల్ రావాలని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు ప్రతిపాదిస్తున్నాయి. 2019లో కేంద్రంలో రెండవ తడవ అధికారంలోకొచ్చిన బిజెపి సర్కారు పాల సహకార వ్యవస్థలో స్వేచ్ఛగా కార్పొరేట్ల ప్రవేశం కోసం, సహకార డెయిరీల విచ్ఛిన్నానికి సరికొత్త నమూనా అమలుకు సిద్ధమైంది. పాలల్లో ప్రైవేట్లు గరిష్ట లాభాలు పొందేందుకు ఈ నమూనా సులభతరం చేస్తుంది. భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం సహకార సంస్థలు రాష్ట్రాల జాబితాలోకొస్తాయి కాబట్టి సహకార కార్యకలాపాలు రాష్ట్ర, ప్రైవేటు రెండింటిలోనూ, మూడవ రంగ స్వయంప్రతిపత్తిగా నిర్వహించబడతాయి. అవి ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం పని చేస్తాయి. సంస్థలో పెట్టుబడితో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తికి ఒక ఓటు ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో నడుస్తున్న పెద్ద పెద్ద కోఆపరేటివ్స్‌లోకి భారీ ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలంటే కేంద్ర ప్రభుత్వ పాలనా పర్యవేక్షణ అసరమని తొలుత యుపిఎ సర్కారు భావించి, రాజ్యాంగానికి 97వ సవరణ చేయగా సుప్రీంకోర్టు కొట్టేసింది. కానీ కేంద్రం ఆధ్వర్యంలో బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఏర్పాటుకు అనుమతించింది. సహకార వ్యవస్థలో కార్పొరేట్ల ప్రత్యక్ష, పరోక్ష పెట్టుబడి మోడీ రెండోసారి అధికారంలోకొచ్చే వరకు వేచి ఉండాల్సి వచ్చింది. కార్పొరేట్ మధ్యవర్తిత్వ, నియంత్రిత రైతు ఉత్పత్తిదారు సంస్థల ఏర్పాటుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలతో కఠోర ప్రయత్నం జరిగింది. రైతుల చారిత్రాత్మక పోరాటం కారణంగా మూడు వ్యవసాయ చట్టాలూ రద్దయినప్పటికీ రాష్ట్ర వ్యవసాయ చట్టాలలో ఇటువంటి నిబంధనలున్నాయి.

# అవసరార్థులను ఆదుకునే లయన్స్ సేవా సంస్థ విస్తరించాలిలయన్ కన్న

**జనగామ జూలై 17 (ప్రజామంటలు):** సమాజంలోని అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే లయన్స్ సేవా సంస్థ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలనీ, సేవా తత్పరత గల స్థితిమంతులైన పౌరులు ఈ సంస్థలో చేరాలని 320ఎఫ్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ మల్టిపుల్ సంయుక్త కార్యదర్శి లయన్ కన్న పరశురాములు కోరారు. రమాదేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ 33 వ కార్యవర్గం, లయన్స్ క్లబ్ జనగామ పెరల్స్, లయన్స్ క్లబ్ జనగామ సెంట్రల్ చార్టర్ కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్న పరశురాములు మాట్లాడుతూ ప్రస్తుత జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు తలపెట్టిన ఉచిత అల్పాహార అన్న ప్రసాద వితరణ కార్యక్రమం హన్మకొండ, వరంగల్, తొర్రూరు తో పాటు జనగామ చంపక్ హిల్స్ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో జూలై 1 నుండి ప్రారంభించిన ఉదయం అల్పాహార అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సంవత్సరం పాటు కొనసాగుతుందని ఈ ప్రత్యేక సేవా కార్యక్రమంలో భాగస్వాములైన లయన్స్ సభ్యులను అభినందించారు. వసుదైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరీ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమని అంటూ సేవాభిలాషులందరు ఈ సంస్థలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా లయన్స్ సంస్థలో చేరిన నూతన సభ్యుల చేత రీజియన్ చైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఇన్స్టాలేషన్ అధికారిగా పాల్గొన్న సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ డా. కే. చంద్రశేఖర ఆర్య మూడు లయన్స్ క్లబ్ ల నూతన కార్యవర్గం సభ్యులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు ప్రత్యేకించి కార్యనిర్వాహకులైన అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి ల భాధ్యలను క్షుణ్ణంగా వివరించారు. ఆబాద్ క్లబ్ అధ్యక్షునిగా శ్రీభాశ్యం రఘు, కార్యదర్శిగా పాశం శ్రీశైలం, కోశాధికారి గా వడిషర్ల ప్రవీణ్ కుమార్, మపెరల్స్ క్లబ్ అధ్యక్షుని గా వి. వివేకానంద రావు, కార్యదర్శి గా సి. సాయినికేతన్ రెడ్డి, కోశాధికారి గా ఎం. అభిరామ్, సెంట్రల్ క్లబ్ అధ్యక్షునిగా బైరగోనీ శ్రీనివాస్, కార్యదర్శిగా రాసాల బాలరాజు, కోషాధికారిగా అయ్యారు. విజయకుమార్ వారి వారి బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ అభ్యర్థిగా ఆబాద్ క్లబ్ కు చెందిన పూర్వ రీజియన్ చైర్మన్ వి. ప్రసాదరావును పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి సభకు పరిచయం చేసి తీర్మానం ప్రవేశపెట్టగా కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించారు. ఆగస్టు 2న జరుగనున్న 8వ జిల్లా క్యాబినేట్ ప్రమాణ స్వీకారోత్సవం వేడుక బ్రోచరును ఈ సమావేశంలో ఆవిష్కరించారు. జిల్లా క్యాబినేట్ కార్యదర్శి సిహెచ్ వేంకట రమణా రెడ్డి మాట్లాడుతూ క్లబ్ లు దత్తత చేసుకున్న గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాలు, జూలై నెలలో చేయవలసిన పనుల గురించి వివరించారు. నూతన కార్యవర్గాలను అభినందిస్తూ జిల్లా జి.ఎస్.టి. కోఆర్డినేటర్ వి. ప్రసాద రావు, జోన్ ఛైర్మన్ పి. వెంకట్ రెడ్డి, పుర ప్రముఖులు భాష్యం శేషాద్రి, జిల్లా నాయకులు పి. జయపాల్ రావు,





పెద్ది వెంకట నారాయణ గౌడ్, చిర్ర ఉపేందర్ రెడ్డి, ఎన్. రవీందర్, ఏ. ప్రభాకర రావు, మార్గం ప్రభాకర్, జి. ప్రమోద్ కుమార్, క్రిష్ణ జీవన్ బజాజ్, గట్టు రాధాకృష్ణ, రెనుకుంట క్రిష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల జులై 17 (ప్రజామంటలు):** జిల్లా పోలీస్ కార్యాలయం లో కోరుట్ల, మల్యాల సర్కిల్ పోలీస్ అధికారులతో నిర్వహించిన నెల వారి క్రైమ్ మీటింగ్ సమావేశంలో గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు .ఇందుకోసం కోర్టులలో న్యాయమూర్తులతో చర్చించి కేసుల పురోగతి, విచారణ విషయాలలో అధికారులంతా చురుకుగా పని చేయాలని సూచించారు. ఇదే సమయంలో కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్



సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు రవీంద్ర రెడ్డి, శ్రీనివాస్ సి.ఐ కోటేశ్వర్, ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ. లు, డి.సి.ఆర్.బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో బస్ స్టాప్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజి కావడం వల్ల రోడ్ల పైకి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అధికారులు స్పందించి ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని కోరుతున్నారు.

# నిరుపేదల కుటుంబాల భరోసా 'సింఎంఆర్ నిధి'



**హుస్నాబాద్ 17 జూలై జులై 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన నలుగురు లబ్ధిదారులకు 1 లక్ష 52 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్నహస్తంలా ఉపయోగపడుతుందని, నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని, వ్యాధి బారిన పడి, చికిత్సకు నోచుకోలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా ఉంటున్నదని ఎంతో మంది పేద ప్రజలు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ది పొందుతున్నారని తెలిపారు.

# తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర సంఘానికి

## సలహాదారుగా శ్రీరాముల బలసురేందర్ నియామకం

**చిగురుమామిడి జూలై 17 (ప్రజామంటలు):** తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదికలో గత కొన్ని సంవత్సరాలుగా నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కోసం పనిచేస్తూ తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదికలో గత కొన్ని రోజులుగా రాష్ట్ర సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నందుకు గాను ప్రజా జీవితంలో మరియు ఉద్యోగ రంగంలో వారిని ఉన్న అనుభవాన్ని ఇప్పుడు పూర్తిస్థాయిలో నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం వినియోగించుకునే విధంగా తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వ్యాప్తంగా నాయీబ్రాహ్మణ హక్కుల సాధన కోసం పనిచేస్తున్న సమయంలో ఐక్యవేదిక కు శ్రీరాముల బలసురేందర్ సలహాలు సూచనలు నాయీబ్రాహ్మణులకు అవసరం అని భావించి వారిని తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారుగా నియమించడం జరిగిందిని తెలంగాణ నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానాల కిషన్ అన్నారు నియామకం నేటి నుండే



అమలులోకి వస్తుందని వారి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జంపాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, కళ్యాణకట్టల అధ్యక్షుడు రాచమల్ల కిషన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గర్శకుర్తి శంకర్, జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, కర్మిల్ల శంకర్, గర్శకుర్తి విద్యాసాగర్, కరీంనగర్ మండల అధ్యక్షుడు చెరుకు రమేష్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలపై రైతులతో కలిసి

## నిరసన తెలిపిన ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మన్



**జగిత్యాల జులై 17 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల చల్ గల్ గ్రామంలో రైతు వేదిక వద్ద వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులతో కలిసి సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలపై రైతులతో కలిసి నిరసన తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నక్కల రాధ, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, జిల్లా సభ్యులు బాల ముకుందం, ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ లోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి


**జగిత్యాల జులై 17 (ప్రజామంటలు):** ధరణి పోర్టల్ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ల సంబంధిత సమస్యలపై విధులు నిర్వహించడానికి నియమించిన కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యను పరిష్కరించాలని జగిత్యాల ధరణి టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జగిత్యాల అధ్యక్షులు చీటి అభిలాష్ రావు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నగనూరి హరీష్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు



**నర్మెట్ట జులై 17 (ప్రజామంటలు):** బిజెపి మండల అధ్యక్షుడు దరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలో మరియు మచ్చుపాహడు గ్రామంలో బెజాడి ట్రస్ట్ తరఫున యువకులకు క్రికెట్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి కారణం యువకులే దేశం 100 సంవత్సరాల స్వతంత్ర వేడుకలు జరుపుకునే నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించబడడానికి కారణం మూల స్తంభాలు యువకులే యువతతోనే దేశం ప్రపంచ స్థాయిలో విశ్వగురువుగా నిలబడబోతుంది కాబట్టి యువకులు అన్ని రంగాలలో అద్భుతాలు సృష్టించి తమ కుటుంబ, గ్రామ, జిల్లా, రాష్ట్ర, దేశ ప్రతిష్టను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి సోక్కం అనిల్ కుమార్, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిదుల లింగరాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, కొన్నే రాజు, బూత్ అధ్యక్షులు ముదిగొండ ప్రభాకర్, ఆంకోజ్ ఆంజనేయులు, శివరాత్రి రవి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రంజిత్, మరియు నర్మెట్ట, మచ్చుపాడు స్పోర్ట్స్ అధ్యక్షులు, యువకులు, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు...

జూలై 18...ఎస్వీ రంగారావు వర్ధంతి

తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం.

ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం.

రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది.

నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతనం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్.సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు.

ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు.

నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు.

పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు. నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో-ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది.

మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు.

వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు. ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్, ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు.

విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది.

రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళ పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు.

రంగారావు యముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభిన ందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలంగాణలో పెరుగుతున్న అడవుల విస్తీర్ణం



హైదరాబాద్,: క్షీణించిన అడవులకు పునర్వైభవం తీసుకొచ్చేలా అటవీశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. సర్కిల్లా వారీగా అడువుల పునరుజ్జీవన అభివృద్ధి పనులను చేపడుతున్నారు. అవసరమైన చోట ప్లాంటేషన్లు, నర్సరీలు, ఫారెస్టు రోడ్లు, ఫైర్ లైన్లు, వాచ్ టవర్లు, బేస్ క్యాంపులు, వన్యప్రాణుల సంరక్షణ నీటికుంటలు, గడ్డి మైదానాలు, చెక్ డ్యాంలు, రాతి కట్టడాలు, కందకాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే భద్రాద్రి సర్కిల్ పరిధిలోని ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో చేపట్టిన అటవీ పునరుజ్జీవ పనులతో ఆ ప్రాంతాల్లో క్షీణించిన అడువులు పునరుజ్జీవం పోసుకున్నాయి. అటవీ శాఖ తీసుకుంటున్న చర్యల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. భద్రాద్రి సర్కిల్ పరిధిలో క్షీణించిన అడవులకు పునర్వైభవం తీసుకురావటంలో భాగంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలను అటవీశాఖ చేపట్టింది. ఇందులో భాగంగానే 340 ఫారెస్టు బ్లాకుల్లో 6,29,442 హెక్టార్ల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతాలలో పునరుజ్జీవన పనులను చేపట్టారు. 361 కి.మీ. మేర అటవీ సరిహద్దుల వెంబడి కందకాలు తవ్వారు. మొత్తం 8619 బౌండరీ పిల్లర్లను గడిచిన ఐదేళ్లలో ఏర్పాటు చేశారు. 71 కి.మీ మేర అటవీ సరిహద్దుల వెంబడి ఇనుపకంచెలను ఏర్పాటు చేశారు. 9.3 కి.మీ.మేర అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌ల సరిహద్దుల వెంబడి రక్షణ గోడలను నిర్మించారు. 819 కి.మీ.మేర అటవీ సరిహద్దు కందకాలపైన గచ్చకాయ ప్లాంటేషన్లను చేపట్టారు. అటవీ ప్రాంతాల్లో జలసంరక్షణ చర్యలలో భాగంగా 5214 రాతికట్టడాలను, 388 నీటికుంటలు, 88 చిన్న నీటి కుంటలు, 314 చెక్ డ్యాంలు, 29 వాచ్ టవర్లను నిర్మించారు. అడవుల్లో అటవీ అధికారులు స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా 369 కి.మీ.మేర ఫారెస్ట్ రోడ్లను గడిచిన ఐదేళ్ల కాలంలో నిర్మించారు. అటవీ ప్రంతాల్లో సిబ్బంది నివాసం కోసం 55 గృహాలను నిర్మించారు. అడవులలో మంటలు నివారణ కోసం 3773 కి.మీ. మేర ఫైర్ లైన్లను ఏర్పాటు చేశారు.

# త్వరలో జియో ఎయిర్ ఫైబర్ సేవలు..

రిలయన్స్ జియో త్వరలో కొత్త సర్వీస్‌ను యూజర్లకు అందుబాటులోకి తీసుకురానుంది. సరికొత్త వైఫై సర్వీస్‌లను జియో ఎయిర్‌ఫైబర్ పేరుతో జియో తీసుకు వస్తున్నది.కొద్ది నెలల్లోనే రిలయన్స్ జియో ఈ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటు లోకి తీసుకు రానున్నట్లు ఆర్ఐఎల్ ప్రెసిడెంట్ కిరణ్ థామస్ తెలిపారు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న వైఫై సేవలు కేబుల్ ద్వారా అందిస్తున్నారు. రిలయన్స్ జియో సేవలు పొందేందుకు వైర్‌తో పాటు మోడెమ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం జి యో గిగా ఫైబర్ ఇదే తరహాలో పని చేస్తోంది. జియో ఎయిర్ ఫైబర్‌కు కేబుల్ వేయాల్సిన అవసరంలేదు. ఇది ఒక సింగిల్ డివైజ్. దగ్గరలోని జియో టవర్ నుంచి వీటికి సిగ్నల్స్ అందుతాయి. దీని ద్వారా సాధారణ బ్రాడ్‌బ్రాండ్ తరహాలోనే స్పీడ్ ఇంటర్‌నెట్ సేవలను యూజర్లు పొందవచ్చని కంపెనీ తెలిపింది. వెయ్యి చదరపు అడుగుల దూరం వరకు యూజర్లు వైఫై సేవలు పొందవచ్చు. ఈ డివైజ్‌ను ఇళ్లలో, ఆఫీసుల్లో ఎక్కడైనా వినియోగించు కోవచ్చు. జియో ఎయిర్ ఫైబర్ యూప్ సాయంతో యూజర్లు నియంత్రించ వచ్చు. యాప్ ద్వారా కొన్ని వెబ్‌సై ట్‌లను కూడా యూజర్లు బ్లాక్ చేసు కోవచ్చు. సాధారణ రైటర్ ఏర్పాటుకు అవసరమైనట్లుగానే ఎయిర్ ఫైబర్ ఇన్‌స్టాలేసన్ కోసం సాంకేతిక నిపుణుల అవసరం ఉండదు. ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఇది పని చేస్తుందని రిలయన్స్ జియో తెలిపింది. జియో ఎయిర్ ఫైబర్‌లో క్రికెట్ మ్యాచ్‌ల మల్టి వీడియో స్ట్రీమ్స్‌ను పొందవవచ్చు. ఒకే సారి పలు కెమెరా కోణాల్లో అల్ట్రా హై డెఫినేషన్‌తో చూడొచ్చని జియో తెలిపింది.రిలయన్స్ జియో సినిమా త్వరలో యూజర్ల కు సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్ అందించనుంది. వీటి ద్వారా రుసుము వసూలు చేయానున్నట్లు తెలిపింది. ప్రస్తుత ఐపీఎల్ క్రికెట్‌ను ప్రసారాలను మాత్రం ఉచితంగా అందిస్తామని తెలిపింది. ఐపీఎల్ ప్రసారాలను ఉచితంగా ఇవ్వడంతో విపరీతంగా ఆదరణ పొందుతున్నది. రికార్డ్ స్థాయిలో వీక్షకులు రిలయన్స్ సినిమాలో ఐపీఎల్ మ్యాచ్‌లను చూస్తున్నారు. జియో సినిమా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నుంచి కొత్త సినిమాలు, వెబ్ సీరిస్‌లు, మ్యూజిక్ వీడియోలతో యూజర్లకు అందుబాటులోకి తీసుకు వస్తున్నది. జియో సినిమా ఓటీటీల మాదిరిగానే నెల, మూడు, ఆరు నెలలు, సంవత్సర చందాలతో రానుందని తెలుస్తుంది. ఐపీఎల్‌ను మాత్రం ఉచితంగానే వీక్షించే వీలు కల్పించనున్నట్లు తెలిపింది. జియో సినిమా నుంచి మూడు ప్లాన్లు ఉంటాయని ప్రచారం జరుగుతున్నది.




# ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్: ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హే మంత్ బోర్కడే అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శిక్షణ, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. ప్రపంచ ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవర ణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. మలేరియా నివారణకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహిం చాలని సూచించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ రామకృష్ణ, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయితో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మున్సిపల్ పరిధిలో చేపట్టి కొనసా గుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశిం చారు.



## రతన్ టాటాకు చేరిన

# పైలెట్ల పంచాయితీ!

మానవ వనరుల విభాగం ఏకపక్షనిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటాకు పంపారు.ఈ ఏడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించే జీతాలు, కాంట్రాక్ట్‌లను ఎయిండియా సవరించింది. ఈ నిర్ణయాన్ని పైలెట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోషియేషన్, ఇండియన్ పైలెట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్‌ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి.ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపుల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్‌ఆర్ విభాగం తీరుపై పైలెట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవం లేదని వాపోయారు.

# గ్లోబల్ పరిస్థితులు బాగోలేవన్న ఆర్థిక శాఖ...

ఈ ఆర్థిక సంవత్సరం అప్రమత్తంగా ఉండాల్సిందేనని ఆర్థిక శాఖ హెచ్చరించింది. నెలవారి సమీక్షలో భాగంగా మంగళవారం నాడు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ అభిప్రాయపం వ్యక్తం చేసింది.దేశంలో వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుందని అంచనా వేశారని, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని, ఆర్థిక మాంద్యం భయాలు ఉన్నాయని ఈ పరిస్థితుల మూలంగా మన దేశం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపింది. ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి విషయంలో సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, భౌగోళిక పరిస్థితులు ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల్లో ఎలర్ట్ గా ఉండాలని తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) మన ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 6.5 శాతం వరకు ఉంటుందని అంచనా వేసినట్లు పేర్కొంది. ప్రధానంగా ఎలినినో పరిస్థితుల మూలంగా వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని, దీని వల్ల కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఉత్పత్తి తగ్గిపోతుంది, ధరలు పెరగడంతో పాటు భౌగోళిక,రాజకీయ పరిణామాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్థిరత వంటి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమ ని ఆర్థిక సమీక్ష పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందన్నారు. కరోనా నుంచి కోలుకోవడం, భౌగోళిక రాజకీయ ప్రతికూల అంశాలు, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థల మందగమనం వంటి సవాళ్లు ఎదురైనప్పటికీ మన దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉందని సమీక్ష పేర్కొంది. ప్రపంచంలో ప్రధాన ఆర్థిక వ్యవస్థలు బలహీనంగా ఉన్నప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 7 శాతంగా ఉండటం మన బలాన్ని సూచిస్తుందని పేర్కొంది. సూక్ష్మ ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గాఉండటంతో కరెంట్ అకౌంట్ లోటు తగ్గడం, ద్రవ్యోల్బణ ఒత్తిడి క్రమంగా తగ్గిపోతున్నదని పేర్కొంది. ద్రవ్యోల్బణ నియంత్రణ కోసం వడ్డీ రేట్లు పెంచినప్పటికీ మన బ్యాంకింగ్ వ్యవస్థ బలంగా ఉందని తెలపింది. ఆర్థిక రంగంలో ఆర్బీఐ పర్యవేక్షణలో బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపింది. బ్యాంక్‌ల ఆస్తుల పరిమాణంతో సంబంధం లేకుండా ఆర్థిక స్థిరత్వంపై ద్వైవార్షిక అంచనాలతో పటిష్టంగా ఉందని పేర్కొంది.



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్



**జగిత్యాల జులై 17 (ప్రజామంటలు):** పెన్షనర్స్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో టీ ఎన్జీవో సంఘ సమావేశ మందిరంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20 న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి రాష్ట్ర అస్సోసియేషన్ కు, ప్రభుత్వం కు ఫ్యాక్స్ ద్వారా పంపారు. ఆ తీర్మానాలను సభ్యులకు వివరించారు. ప్రతి నెల మొదటి తేదీననే అన్ని జిల్లాల పెన్షన్లు చెల్లించాలని, అన్ని కార్పొరేట్, ప్రైవేటు హాస్పిటల్స్ లలో నగదు రహిత చికిత్స (ఈ.హెచ్.ఎస్.) వైద్యం అమలు చేయాలి. గరిష్ట పరిమితి ఎత్తివేయాలని, 1 జులై 2023 నుండి వర్తించునట్లు కొత్త పి.ఆర్.సి. నియమించి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలని, బకాయివున్న 2 కరువు భత్య వాయిదాలను వెంటనే ప్రకటించి ఏక మొత్తంలో చెల్లించాలని, ప్రతి జిల్లాలో వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి, నిష్ణాతులైన డాక్టర్లను, శాశ్వత సిబ్బందిని నియమించి, ఉచిత టెస్టులు చేసి, సరిపడ మందులు ఉచితంగా యివ్వాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగులో యున్న మెడికల్ రీ ఎంబర్స్ మెంట్, పి.ఆర్.సి. వాయిదాలు, ఇతర ఏరియర్స్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత పి.ఆర్.సి. రికమండ్ చేసిన 20 సంవత్సరాల సర్వీసుకు ఫుల్ పెన్షన్ చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ లో యిచ్చిన మాదిరిగా తెలంగాణాలో కూడా బస్సు ఛార్జీలలో సీనియర్ సిటిజెన్లకు రాయితీ యివ్వాలని, ఎయిడెడ్ ఉద్యోగులకు, గ్రంథాలయ సిబ్బందికి, దేవాలయ, అటానమస్ బాడి సిబ్బందికి, మార్కెటింగ్ సిబ్బందికి మెడికల్ రీ ఎంబర్స్ మెంట్ సౌకర్యం, ఈ.హెచ్.ఎస్. ను అమలు చేయాలని, పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేసి ఐ.ఏ.ఎస్. స్థాయి అధికారిని డైరెక్టర్ గా నియమించి పెన్షనర్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, రఘుపతి, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్, ఎం.డి. యాకూబ్, మహిళా కార్యదర్శి బి. కరుణ, సంయుక్త కార్యదర్శులు సత్యనారాయణ, విట్ఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్ రావు, విద్యాసాగర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, నాయకులు ఉప్పు గళ్ళ మురళీదర్, వేణు గోపాల్ రావు, మనోహర్ రావు, ప్రసాద్, వివిధ యూనిట్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి జులై 17 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి మంజూరైన 4,50,000 రూపాయలు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మంజూరు చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం భవనంలో 4,50,000 గల ప్రొసీడింగ్ పత్రాన్ని పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి చేతుల మీదుగా సంఘ అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య కు అందజేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యధిక నిధులు పేద వర్గానికి అన్ని కమ్యూనిటీ సంఘాల వారికి నిధులు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా మన కోరుట్ల నియోజకవర్గంలో నాన్నగారు అత్యధిక పింఛన్లు తీసుకురావడం జరిగిందని నియోజకవర్గంలో అత్యధిక నిధులు ఎమ్మెల్సీ కవిత సహకారంతో మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్య, కార్యదర్శి శ్రీధర్, క్యాషియర్ రాజశేఖర్, చిన్నయ్య, ఆల్ రౌండర్ గంగాధర్, ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన

### నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం



**మెట్ పల్లి జులై 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్ష డైరెక్టర్లు మర్యాద పూర్వకంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ గంగపుత్ర డైరెక్టర్లు పర్రె శంకర్, తోకల రాజు, పల్లికొండ భూమేష్, యెల్ల శ్రీనివాస్, నీలి రాజా మల్లు. మేడి రమేష్, ఆరుముళ్ళ శ్రీనివాస్, ఎర్రోళ్ల లచ్చయ్య, జుంబర్తి రమేష్, సముద్రాల రూప పలువురు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

### రైతు ముఖాముఖిలో బిఆర్ఎస్ నాయకుల డిమాండ్



**గొల్లపల్లి జూలై 17 (ప్రజామంటలు):** పంట పొలాలకు మూడు గంటల విద్యుత్ సరిపోతోందని రైతుల మనోభావాలు దెబ్బతినేలా విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు బేషారాతుగా క్షమాపణలు చెప్పాలని సర్పంచ్ ల ఫోరం మండల శాఖ ఉపాధ్యక్షుడు, సర్పంచ్ అలిశెట్టి రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం గొల్లపల్లి మండలం చెందోలి రైతు వేదికలో ఏడు గ్రామాల రైతులతో 24 గంటల విద్యుత్ పంపిణీ పై సర్పంచ్ ఆధ్వర్యంలో ముఖాముఖి కార్యక్రమాన్నిఈ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మూడు గంటల విధానాన్ని అమలు చేయాలనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా.? లేక మతం పేరిట మంటలను రేపుతున్న బిజెపి కావాల్నా..? లేక 24 గంటల విద్యుత్ను అందిస్తూ మూడు పంటలను పండించుకునే సదావకాశాన్ని అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని రైతులు తేల్చుకోవాలని వక్తలు రైతులకు సూచించారు. ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్తయ్య, జెడ్పిటిసి జలంధర్, ఏఎంసీ చైర్మన్ హన్మండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు అశోక్ రావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రమేష్, చందోలి పాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు ఉపసర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# వికలాంగుల (పీహెచ్) శిభిరం

### 50 శాతం రాయితీ, చెల్లించిన గొర్రె పల్లి సర్పంచ్



**మెట్ పల్లి జులై 17 (ప్రజామంటలు):** మెట్ పల్లి డిపో మేనేజర్ వేదవతి ఆదేశానుసారం గొర్రె పల్లీ గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వికలాంగుల (పీహెచ్) శిభిరం నిర్వహించడం జరిగింది ఇందులో అర్హులైన వికలాంగులకు గ్రామ సర్పంచ్ ద్వారా వికలాంగులకు బస్ పాస్ లు అందించడం జరిగింది. ఈ పాస్ లకు అయ్యే డబ్బులను సర్పంచ్ కుమారుడైన కీ.శే. రాజవిష్ణ జ్ఞాపకార్థం సర్పంచ్ అందించడం జరిగింది. ఈ రాయితీ బస్ పాస్ లు నేటి నుండి ఒక సంవత్సరం వరకు బస్ టికెట్ ఛార్జ్ పైన 50% రాయితీ ఇవ్వబడుతుంది. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎన్.టి.ఐ కోరారు. ఇట్టి కార్యక్రమంలోఆర్టీసీ పీహెచ్ శిభిరం ఇంఛార్జి సురేష్, నాగేష్ , వికలాంగులు పాల్గొన్నారు.

# టిడిపి మండల శాఖ అధ్యక్షుడిగా నియమితులైన రంగు శ్రీనివాస్ గౌడ్



**గొల్లపల్లి జూలై 17 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్ టిడిపి మండల శాఖ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ పార్టీ రాష్ట్ర శాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఓరగంటి భార్గవ్ రామ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తనను నియమకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యం కలిగించడమే కాకుండా పాలనను ప్రజల ముంగిట్లోకి తెచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ఆదాయాన్ని అందిస్తున్న ఐటీ పరిశ్రమకు ఆద్యులు మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. పార్టీకి పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని టిడిపి పట్ల ప్రజల్లో అభిమానం ఉందని నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే సతీష్ కుమార్



**ఎల్కతుర్తి జులై 17 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ తో కలిసి ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నూతన భవనానికి 20 లక్షలతో శంకుస్థాపన భూమి పూజ చేశారు అనంతరం సూరారం గ్రామంలో ఒక కోటి 65 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ.... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి పట్టుదల తోటి వారు రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు నూతన రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు అనంతరం హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ..... బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం సృష్టికర్త పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరు సమాన హక్కులతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ కృషి వల్లే ఆయన రాసిన రాజ్యాంగం వల్లే రాష్ట్ర ఏర్పడిన తర్వాత అన్ని గ్రామాలు అభివృద్ధి చేసుకుంటున్నాం అని అన్నారు కులాలతో మతాలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాల వయసు ఉన్నవారికి ఓటు హక్కును రాజ్యాంగంలో పొందుపరిచారు డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ..... అంబేద్కర్ గొప్ప నాయకుడు ఈరోజు ప్రజలందరూ సమాన హక్కులతో సంతోషంగా ఉన్నారంటే ఆయన రాసిన రాజ్యాంగం వల్లే అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు కడారి రాజు, మాజీ ఎంపీపీలు మేకల కోమల, తంగెడ శాలిని మహేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి పిట్టల మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, నాయకులు బిఏ కొమురయ్య, వేముల సమ్మయ్య, వేముల శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చేరాలు, బాబు నాగేశ్వర్, సాతూరి చంద్రమౌళి, వెంకన్న, దేవేందర్ రావు, శ్రీనివాస్, సంపత్ రావు, సుధాకర్, మండల యూత్ ఉపాధ్యక్షులు ఈరా కమలాకర్, మహేందర్ రెడ్డి, సుర సాంబరాజు, యాకుబ్, పాషా, ప్రహ్లాద రావు, భాస్కర్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, కిషన్, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ పై మక్కువ చూపెడుతున్న చిన్నారులు

### హాలీడేస్ లో పల్లెలకు వెళ్ళి వ్యవసాయ పనుల్లో బిజీగా..



**సికింద్రాబాద్ జూలై 17 (ప్రజామంటలు):** రోజు, రోజుకి టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో మార్కెట్ లో వస్తున్న కొత్త, కొత్త ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తోనే కాలం గడుపుతున్న నేటి తరం పిల్లలు సంప్రదాయ ఆటలు, పనులకు దూరం అవుతున్నారు. కాని సిటీకి చెందిన కొందరు చిన్నారి విద్యార్థులు తమ నాన్నమ్మ, తాతయ్య ఊళ్ళోకి వెళ్ళి, అక్కడి గ్రామీణ వాతావరణం ఇష్టపడుతూ వ్యవసాయ పనులు నేర్చుకుంటున్నారు. సిటీలోని కోకాపేట లాంజ్ గేటేడ్ కమ్యూనిటీ కి చెందిన తూము అద్విక్ రెడ్డి, తూము అవ్యుక్తా ఇద్దరు ఇటీవల స్కూల్ హాలీడేస్ లో షాద్ నగర్ మండలం పిట్టలగడ్డ లోని తమ తాతయ్య రవీందర్ రెడ్డికి చెందిన కందివనం వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళారు. అక్కడ పొలం పనులు నేర్చుకున్నారు. పవర్ టిల్లర్ తో కలుపు మొక్కలను తొలగించారు. కూరగాయాల విత్తనాలు నాటారు. తమ వారసత్వంగా వస్తున్న వ్యవసాయ మూలాలను మరవకుండా ఇంత చిన్న వయస్సులోనే వ్యవసాయ పనులపై మక్కువ కనబరుస్తున్న చిన్నారులిద్దరిని అంతా అభినందిస్తున్నారు.

# బిక్షాటన చేసి నిరసన తెలుపుతున్న జిపి కార్మికులు



**గొల్లపల్లి జూలై 17 (ప్రజామంటలు):** డిమాండ్ల సాధన కోసం జిపి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం గొల్లపల్లి మండలంలో 12వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా జిపి కార్మికులు మండల కేంద్రంలో దుకాణాల సముదాయాలు చుట్టు తిరుగుతూ భిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు జిపి కార్మికులు చేస్తున్న సమ్మెకు భవన నిర్మాణ సంఘం కార్మికులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు జంగిల్ ఎల్లయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు చెవుల మద్ది రమేష్, మాణిక్యం, నర్సయ్య, పోశయ్య, సుదర్శన్ జిపి కార్మికులు మహేష్, రాజు నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి చిరు వ్యాపారస్తులకు రెయిన్ కోట్లు పంపిణీ

### చేసిన గోదావరి అర్బన్ బ్యాంక్



**మెట్ పల్లి జులై 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా గోదావరి అర్బన్ బ్యాంక్ స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెట్ పల్లి గోదావరి అర్బన్ శాఖ వారు వర్షాకాలం సందర్భంగా మెట్ పల్లి, కోరుట్ల పట్టణాల్లో చిరు వీధి వ్యాపారం చేసుకునే వర్షంలో తడవకుండా ఉండడానికి కోసం వీధి చిరు వ్యాపారస్తులకు రెయిన్ కోట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ జోగ నవీన్, అన్నపూర్ణ, సంధ్య, ప్రదీప్, గణేష్, రసూల్ పాల్గొన్నారు.

# ఎదలకు గూడు కల్పించింది కాంగ్రెస్ పార్టీ నే

### మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**హుస్నాబాద్ 17 జూలై (ప్రజామంటలు):** పేదలకు గూడు కల్పించింది కాంగ్రెస్ పార్టీ నే నని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం మాల పల్లె లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు న్యాయం చేస్తుందని, ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఇచ్చిన ఇండ్లు తప్ప, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తుందని అన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నేనని ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో పిసిసి సభ్యులు లింగ మూర్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిత్తారి రవి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల మల్లిఖార్జున్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, అక్కన్న పేట్ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, అక్కన్న పేట్ సర్పంచ్ సంజీవ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ...ధర్మపురి

### నేరెళ్ళ గ్రామం లో భర్తను చంపిన భార్య మరియు అత్త



తేదీ 16.07.2023 రోజున రాత్రి దాదాపు 08.00 గంటల నుండి 09.00 గంటల మధ్య నేరెళ్ల గ్రామానికి చెందిన దాసండ్ల మాణిక్యం (వయస్సు 40 సం) అనే వ్యక్తిని తన భార్య అయిన దాసండ్ల జమున, వయస్సు 38 సం.లు మరియు జమున తల్లి నమిలికొండ శాంతవ్వ ఇద్దరు కలిసి జమున భర్త దాసండ్ల మాణిక్యం ను కట్టెలతో తలమీద మరియు ఇతర శరీర భాగాల మీద విచక్షణ రహితంగా కొట్టగా తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుడు మాణిక్యం తన భార్య దాసండ్ల జమునతో తరచు తన మీద అనుమానం పెట్టుకొని వేధిస్తున్నట్లు, అట్టి వేదింపులు భరించలేక జమున తన తల్లితో కలిసి హత్య చేసినట్లు మృతుని తండ్రి దాసండ్ల భూమయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభం చేయడమైనది.

# మద్యం సేవించి వాహనం నడిపి,

**ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్**

**మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమాని పై కేసు నమోదు**

**రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడిపినా, నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇకపై కేసులు నమోదు : జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల జులై 17 (ప్రజామంటలు):** గత రెండు రోజులు గా జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, విత్ ఔట్ నెంబర్ ప్లేట్, ట్రిపుల్ రైడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వివిధ ప్రాంతాల్లో పటుబడ్డ 40 మంది వాహనదారులకు ఈరోజు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు గల కౌన్సిలింగ్ సెంటర్ లో వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారి సమక్షంలో జిల్లా ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని అన్నారు. మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమాని పై కేసు నమోదు చేస్తాంజిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడం జరిగినదని వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి మరియు ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని కావున మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించినారు. రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడిపిన, నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇకపై కేసులు నమోదు. నిబంధనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబంధనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబంధనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు . ఈ మధ్యకాలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర




అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించలని కోరారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని మరియు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనము నడుపునపుడు హెల్మెట్ తప్పకుండా ధరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన వారిని విడతల వారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ రెండోసారి పట్టుబడితే వారికి జైలు శిక్ష తప్పదని అన్నారు. ఈ సందర్భంగా ఓవర్ స్పీడ్/ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం/ రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్ర కుమార్, రవీంద్ర రెడ్డి, ఆర్ఐ నవీన్ ట్రాఫిక్ ఎస్.ఐ. రాంచంద్రం, డిఆర్ఎస్బి ఆర్ఎస్ఐ కృష్ణ మరియ ట్రాఫిక్ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

**సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్మన్**



**భీమదేవరపల్లి జూలై 18 (ప్రజామంటలు):** వంగర గ్రామానికి చెందిన వసువులేటి నరసింహారావు (75) సోమవారం మృతి చెందాడు. 15 రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నరసింహారావుకు భార్య భారతి, కుమారుడు నరేశ్ బాబు ఉన్నారు. 25 సంవత్సరాల పాటు వంగరలో ఉపాధ్యాయుడిగా సేవలందించి వంగరలోనే స్థిరపడ్డారు. భారత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు కుటుంబానికి అత్యంత సన్నిహితుడు. పీఆర్టియు ఉపాధ్యాయ సంఘంలో వివిధ హెూదాల్లో పనిచేసి విశిష్ట సేవలు అందించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పిటిసి వంగ రవి, స్థానిక సర్పంచ్ ఆలూరి రజిత, ఎంపీటీసీ నల్ల కౌసల్య, సీనియర్ జర్నలిస్ట్ పీవీ మదన్ మోహన్, చెప్యాల గోపాల్ రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## పాత్రికేయుడు గుండేటి కిరణ్ గుండె పోటుతో మృతి



**కోరుట్ల టౌన్ జులై 17 (ప్రజామంటలు):** దిశ తెలుగు దినపత్రిక జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్సీ ఇంచార్జ్ గుండేటి కిరణ్ (36) గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఉదయం ప్రెస్ మీట్ కు వెళ్లి వచ్చిన తర్వాత గుండె లో నొప్పిగా ఉన్నదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కిరణ్ కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కిరణ్ గత 20 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలు అందించాడని ఆయన సేవలు మరువరానివని కోరుట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు కొనియాడారు.

## కు.నిలో పురుషులు భాగస్వాములు కావాలి

**వంగర పిహెచ్‌సి లో 21 మందికి ఆపరేషన్లు**

**రూ. 1100 పారితోషికం**

**భీమదేవరపల్లి జూలై 18 (ప్రజామంటలు):** కుటుంబ నియంత్రణలో పురుషులు భాగస్వామ్యం కావాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. ఎండి యాకూబ్ పాషా అన్నారు. మాట్లాడుతూ వంగర పి హెచ్ సి లో మగవారికి కోతకుట్లులేని 21 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు సోమవారం నిర్వహించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి 1100 రూపాయల పారితోషకం ఇచ్చినట్లు తెలిపారు. ఒక్కరు లేదా ఇద్దరు పిల్లల తర్వాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని అన్నారు. అపోహలు లేకుండా దాంపత్య జీవితానికి ఎలాంటి ఆటంకం రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్




శ్రీనాథ్, రాజశేఖర్, రెహమాన్, రుబిని సిబ్బంది కేవిఎల్ఎన్ స్వామి, కే స్వరూప, విమల, స్వర్ణలత, స్వరూప, రఫత్ ఉన్నిసా బేగం, అరుంధతి, సుమతి, సుధీర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల జాతరలో టీడీపీ నేత వల్లారపు

**సికింద్రాబాద్, జూలై17 ( ప్రజామంటలు ):**ఆషాఢ బోనాల జాతర సిటీలో ఆదివారం కన్నుల పండువగా సాగింది. అమ్మవారి ఆలయాలు భక్తులరద్దీతో కిటకిటలాడాయి. సోమవారం ఆయా ఆలయాల్లో పలా రంబండ్ల ఊరేగింపులను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వల్లారపు శ్రీనివాస్ సికింద్రాబాద్ లోని ఈశ్వరీబాయి నగర్, చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయం, శాంతినగర్,వారాసిగూడ భూలక్ష్మీ టెంపుల్ లను సందర్శించి, అమ్మవార్ల సన్నిధిలో పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలను చల్లంగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నట్లు వల్లారపు శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




## సమస్యలపై పట్టింపు కరువు:కాంగ్రెస్

ఏసీసీ: జిల్లా కేంద్రంలో సమస్యలు పేరుకుపోతున్నా అధికార పార్టీ నాయకులకు పట్టింపు కరువైందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణంలోని పాత మంచిర్యాలలో రోడ్లు, డ్రైనేజీ, స్మశాన వాటికల నిర్మాణాన్ని పరిశీలించిన అనం తరం ఇటీవల ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆవిష్కరించిన శిలాఫలకాలకు పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, మాజీ కౌన్సిలర్ చింతకింది మల్లయ్య, బొల్లం భీమయ్య మాట్లాడారు. పట్టణంలోని 36 వార్డుల్లో సమస్యలపై పోరాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. మరో ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నందున ఎక్కడికక్కడ కమీషన్ల కోసం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని చెప్పారు. పాత మంచిర్యాలలో మూడు సంవత్సరాల క్రితమే దాతలు ఇచ్చిన స్థలంలో శ్మశాన వాటిక నిర్మాణం పేరిట నిధులు విడుదల చేసుకుని



చైర్మన్ జేబులో వేసుకున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ పేరిట రోడ్లను ఇష్టానుసారం తవ్వేస్తూ గుంతలమయం చేస్తున్నారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ శిదిలావస్థకు చేరిందన్నారు. రంగపేటలో పాఠశాల కూలిపోయి మూడు సంవత్సరాలు గడుస్తున్నా తిరిగి నిర్మించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. సాయిబాబా ఆలయం నుంచి ఆండాలమ్మ కాలనీ వరకు రోడ్డు విస్తరణ చేస్తామని శిలాఫలకం ఏర్పాటు చేసి రంగపేట వరకే చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

## క్వారీ తవ్వకాల్లో నిబంధనలు గాలికి..?



మంచిర్యాల : కాంట్రాక్టర్ల ధన దాహానికి గుట్ట కరిగిపోతోంది. అక్రమంగా గుట్టను తవ్వి మట్టిని తరలించుకు పోతున్నా అడిగేవారు లేరు. కాంట్రాక్టర్లకు అధికార పార్టీకి చెందిన బడా నేతల మద్దతు ఉండటంతో మైనింగ్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. కంటి తుడుపు చర్యగా అప్పుడప్పుడు వాహనాలను పట్టుకొని జరిమానాలు విధించడంతో సరిపెడుతున్నారు. మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో ఈ నిర్వాకం బహిరంగంగా జరు గుతోంది. గతంలో తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఈ గ్రామాన్ని ఇటీవల ప్రత్యేక పంచాయతీగా మార్చారు. గ్రామాన్ని ఆనుకొని 'బొక్కలగుట్ట' అనే కొండ ఉండటంతో అదే పేరును ఊరికి సార్థకం చేసినట్లు గ్రామస్తులు చెబుతారు. ప్రకృతికి అద్దం పట్టినట్లు పచ్చని చెట్లతో విరాజిల్లుతూ ఊరికే అందం తెచ్చి పెట్టిన 'గుట్ట' ప్రస్తుతం కాంట్రాక్టర్ల ధన దాహానికి కనుమరుగవుతోంది. బొక్కల గుట్టలో మట్టి తవ్వకాలకు సంబంధించి గనులు భూగర్భ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. అయినప్పటికీ నిత్యం వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ అక్రమంగా లక్షలు గడిస్తున్నారు. మట్టి తవ్వకాలకు నిబంధనల మేరకు ఒక్కో క్యూబిక్ మీటర్‌కు రూ.75 అడ్వాన్స్ రాయల్టీ, 30 శాతం డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎం ఎఫ్టీ), 2 శాతం స్టేట్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్టు(ఎస్ఎంఈటీ) ఫీజులతోపాటు 2 శాతం ఆదాయ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మట్టి తవ్వకాలు జరిపే సమయంలో ప్రతిసారీ మళ్లీ పర్మిట్లు తీసుకోవలసి ఉంటుంది. ఇవేమీ చెల్లించకుండానే రోజు దాదాపు 500 క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించుకు పోతున్నట్లు సమాచారం. గుట్ట నుంచి తవ్విన మట్టిని ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్న సదరు కాంట్రాక్టరు (అనధికార) కోట్లు గడిస్తుండగా, ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతోంది. కాంట్రాక్టరు మట్టితోపాటు పర్మిట్లు లేకుండా గుట్టలో రాయి తవ్వకాలు చేపడుతూ అందినకాడికి దండుకుంటున్నాడు.

## మార్కెట్‌లో పెరగనున్న పాఠ్యపుస్తకాల ధరలు

హనుమకొండ : ఈ సారి జిల్లాకు పాఠ్యపుస్తకాలు ముందుగానే చేరుకుంటున్నాయి. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల విద్యార్థులకు పాఠశాలలు పునఃప్రారంభమైన రోజునే పాఠ్యపుస్తకాలను అంద చేసేందుకు ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఏ జిల్లాకు ఎన్ని పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయో ముందుగానే ఇండెంట్ తీసుకున్నది. ఆ మేరకు పాఠ్యపుస్తకాలను పంపడం ఈనెల రెండోవారం నుంచే మొదలు పెట్టింది. 2022-23 విద్యాసంవత్సరం ప్రారంభంలో పాఠ్యపుస్తకాల పంపిణీ ఆలస్యమైంది. గత ఆగస్టులో పుస్తకాలు జిల్లాకు వచ్చాయి. అక్కడి నుంచి మండలాలకు, పాఠశాలలకు చేరడానికి చాలా ఆలస్యమైంది. సరైన సమయంలో బోధన పూర్తికాక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ ముందస్తుగా మేల్కొంది. వచ్చే విద్యా సంవత్సరంలో ఈ పరిస్థితి లేకుండా వేసవి సెలవుల్లోనే పాఠ్యపుస్తకాలన్నీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొన్ని నెలల కిందటే ముద్రణ ప్రారంభించగా, ప్రస్తుతం ఆయా జిల్లాలకు పుస్తకాలు చేరుతున్నాయి. జిల్లాలకు వచ్చిన పాఠ్యపుస్తకాలను అధికారులు గోదాముల్లో భద్రపరిచారు. విడతల వారీగా మరో నెలరోజుల్లో పూర్తిస్థాయిలో పుస్తకాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కస్తూర్బా, గురుకుల పాఠశాలలు కలిపి మొత్తం 800 వరకు ఉన్నాయి. ఇందులో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు యూడైస్ ప్రకారం మొత్తం లక్ష మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో తరగతుల వారీగా ఒక్కో విద్యార్థికి 5 నుంచి 11 పాఠ్య పుస్తకాలు అవసరం ఉంటాయి. ఆంగ్లం, తెలుగు మాధ్యమంలో పుస్తక ముద్రణ ఉండడంతో రెండు విభాగాలుగా సరఫరా చేస్తున్నారు. జిల్లాకు మొత్తం 3.87లక్షల పుస్తకాలకు అధికారులు ఇండెంట్ పెట్టారు. 2022%--%23 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సరఫరా చేయగా మిగిలిన 3500 పాఠ్యపుస్తకాలు పోను జిల్లాకు ఇంకా 3.84 లక్షలు అవసరమవుతాయి.



మొదటివిడతగా (ఎస్ఏ-1 పరీక్షల పాఠ్యాంశం ఉన్నవి) ఇప్పటివరకు 1.30 లక్షల పాఠ్యపుస్తకాలు జిల్లాకు వచ్చాయి. ఇంకా 2.54 లక్షల పుస్తకాలు రావలసి ఉంది. ఉర్దూ, ఆంగ్లం, తెలుగు, సంస్కృతం మాధ్యమాలకు సంబంధించి మొత్తం 187 టైటిల్స్ అవసరం ఉండగా ప్రస్తుతం వచ్చిన పుస్తకాల్లో 45 టైటిల్స్ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. విద్యార్థులకు ఆంగ్ల బోధన అందించాలనే లక్ష్యంతో గతేడాది నుంచి ప్రభుత్వం 5 నుంచి 8వ తరగతి వరకు ఆంగ్ల పుస్తకాలను ముద్రించింది. ఇందులో విద్యార్థులకు అర్థమయ్యేలా మరో పేజీలో తెలుగు ముద్రణ చేశారు. ఈ తరహా ముద్రణ ప్రస్తుతం వచ్చిన 4,9 తరగతిలోనూ కనిపిస్తోంది. ఆంగ్లబోధన 4వ తరగతి, 9వ తరగతిలోనూ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అలాగే పాఠ్యపుస్తకాలు బయటి మార్కెట్‌లో విక్రయించకుండా ప్రతీ పుస్తకానికి క్రమ సంఖ్య వేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కాన్ చేసి దీక్ష యాప్‌లో పాఠాలు వినేందుకు వీలుగా ప్రతీ పస్తకానికి క్యూఆర్ కోడ్ ముద్రించారు. వీటితో పాటు ప్రతీ పుస్తకం ఆకర్శణీయంగా, చిరిగిపోకుండా ఉండేందుకు ల్యామినేషన్‌తో కూడిన అట్టలను (పుస్తకం ముందు భాగం పేజీ) అందుబాటులోకి తెచ్చారు. గతంలో అక్షరాల సైజు కంటే ఈ ఏడాది ముద్రించిన పుస్తకాల్లో ఫాంట్ సైజ్‌ను పెంచారు. దీని వల్ల పుస్తకాల వెడల్పు కాస్త పెరిగింది. అయితే పొడవు మాత్రం అంతే సైజ్‌లోనే ఉంది.


## స్మార్ట్‌సిటీ పనులు పూర్తి కావాలి



కరీంనగర్: జిల్లా కేంద్రంలో చేపడుతున్న స్మార్ట్‌సిటీ పనులు జూన్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులకు డెడ్‌లైన్ విధించారు. నగరంలోని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయనసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులోని ప్యాకేజీ 1,2,3 స్మార్ట్‌రోడ్లు, జంక్షన్ల సుందరీకరణ, ఇతర పనుల్లో పూర్తయినవి, ఇంకా పూర్తి కావలసినవి, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలను రెండురోజుల్లో సమగ్ర నివేదిక ద్వారా ఇవ్వాలని ఆదేశించారు. అసంపూర్తి పనులను పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. డీపీఆర్‌లో పొందుపరిచిన విధంగా పనులు పూర్తి చేయాలని, డివిజన్ల వారీగా కేటాయించిన నిధులు మిగిలితే వాటి వివరాలు కూడా ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులను నగర అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. కమాన్ టు నాకా చౌరస్తా, బొమ్మవెంకన్న బిల్డింగ్ నుంచి మంగళివాడ చౌరస్తా, పాతబజార్ శివాలయం నుంచి మారుతీనగర్ చౌరస్తా, గణేశ్‌నగర్ బైపాస్ రోడ్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. కొత్తగా వేసిన రోడ్లు తవ్వకుండా మంచినీటి పైపులైన్లు, వరదనీటి కాలువ నిర్మాణ పనులను ముందే పూర్తి చేయాలని, అనుమతి లేకుండా రోడ్లను తవ్వితే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమిషనర్ సేవా ఇస్లావత్ పలువురు కార్పొరేటర్లు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవంతో బతికేందుకే 'డబుల్' ఇళ్లు

చిలుకూరు, : నిరుపేదలు ఆత్మగౌరవంతో బతికేందుకే సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మండలంలోని బేతవో లు గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతవోలులో రూ.3.2 కోట్లతో 60డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి పట్టాలు అందజేశామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేదలు తమ సొంత స్థలంలో ఇంటిని నిర్మించుకోవడానికి 'గృహలక్ష్మి' పథకం కింద రూ.3లక్షలు కేటాయిస్తామన్నారు. అనంతరం గ్రామంలోని సీతా రామచంద్రస్వామి దేవాలయం చైర్మన ఎగ్గడి శ్రీను, పాలకమండలి సభ్యులతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, తహసీల్దార్ రాజేశ్వరి, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు బాశం సైదులు,




జనార్దన, తాళ్లూరి శ్రీని వాస్, జానకిరామాచారి, బట్టు శివాజీ, వెంకటేశ్వర్లు, గన్నా అశోక్, రామా రావు తదితరులు పాల్గొన్నారు. ఇళ్లు కేటాయించే అర్హుల జాబితాలోతన పేరు లేదని బేతవోలుకు చెందిన ఆర్.కవిత ఎమ్మెల్యే కారును అడ్డుకుని నిరసన వ్యక్తం చేసింది. పోలీసులు ఆమెను పోలీస్ వాహనంలో ఎక్కించి అక్కడి నుంచి బలవంతంగా తీసుకువెళ్లారు.

## నిర్ధేశించిన ప్రాంతాల్లో తక్షణమే
# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మెదక్, : జిల్లాలో నిర్ధేశించిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి సంబంధిత అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల్లో ధైర్యం కల్పించేందుకు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిందా అని మెదక్, హవేళిఘనపూర్, పాపన్నపేట, రామాయంపేట తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. తడిసిన ధాన్యం ఉంటే ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకురావాలని, మిల్లులలో కటింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రతీ కేంద్రంలో టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమను కొలిచే యంత్రాలు, కాంటాలు అవసరం మేరకు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 104 కేంద్రాలు ఏర్పాటు చేసి 129 మంది రైతుల నుంచి 1,051 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీఎసవో శ్రీనివాస్, డీఆర్డీవో అడిషనల్ పీడీ భీమయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఆశాకుమారి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఆర్డీవో సాయిరామ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడ, స్పెషల్ డెవల్‌పమెంట్ ఫండ్ కింద చేపట్టిన వివిధ రకాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. తూప్రాన్ అతిథి గృహంలో గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డితో కలిసి తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడ, ఎస్‌డీఎఫ్ కింద చేపట్టి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. సీఎం నియోజకవర్గంలోని ఈ మండలాల్లో ప్రగతి ముగింపు దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభించని పనులకు టెండర్లు ఆహ్వానించి వెంటనే



పనులు మొదలు పెట్టి పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామసభల్లో తీర్మానాలతో సర్పంచు ఆధ్వర్యంలో పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో 2014 నుంచి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన గడ, ఎస్‌డీఎఫ్ నిధులు, వాటితో పూర్తయిన పనులు, కొనసాగుతున్న, ఇంకా ప్రారంభించని పనులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వివరించారు. చివరిదశలో ఉన్న పనులు, రూ. 10లక్షల లోపు పనులను మే 5నాటికి పూర్తయ్యేలా చూడాలని, మరికొన్ని పనులు జూన్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూప్రాన్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశించారు. మనోహరాబాద్‌లో నిర్మిస్తున్న పీహెచ్‌సీ కేంద్రాన్ని జూన్ 2నాటికి సిద్ధం చేయాలని సూచించారు. సీఎసఆర్ నిధుల సమీకరణకు కృషి చేయాలని జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తికి తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటశైలేష్, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఆర్డీవో శ్యాంప్రకాశ్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ మోహన్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితాలో పట్టాభూములు



సంగారెడ్డి : పట్టా భూములు కొనుగోలు చేసి మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేయగా సదరు స్థలం నిషేధిత జాబితాలో ఉందంటూ సంగారెడ్డి జిల్లాలోని రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఒక సర్వేనెంబర్ సబ్‌డివిజన్‌పై కోర్టులో కేసు ఉంటే మొత్తం సర్వేనెంబర్‌నే నిషేధిత జాబితాలో చేర్చారు. కోర్టులో కేసు తేలినా ఎలాంటి వివాదం లేని తమ వ్యవసాయ భూమిని ఆరు నెలలుగా మ్యూటేషన్ చేయకుండా కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉంచారని బాధిత రైతులు మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి ఆవేదన చెందారు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్‌లో సర్వే నెంబర్ 19, ఆలో గల 5 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమిని రైతులు మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి కొనుగోలు చేశారు. ఇదే సర్వేనెంబర్ సబ్ డివిజన్‌లో గల 6 ఎకరాల 28 గుంటల భూమిపై యజమానుల కుటుంబంలో వివాదాలు తలెత్తడంతో వ్యవహారం కాస్త సివిల్ కోర్టు వరకు వెళ్లింది. దీంతో ఆ సబ్ డివిజన్‌కు మాత్రమే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. కానీ రెవెన్యూ శాఖ అధికారులు మొత్తం సర్వే నెంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చారు. తాము కొనుగోలు చేసిన భూమికి కోర్టులో కేసుకు ఎలాంటి సంబంధం లేదని బాధితులు తెలిపారు. కాగా కోర్టులో కేసు కూడా పరిష్కారం కాగా ఎలాంటి స్టే కూడా లేదన్నారు. దీంతో సెప్టెంబరులో నిషేధిత జాబితా నుంచి తొలగించమని మీ సేవ ద్వారా దరఖాస్తు చేశామని బాధితులు తెలిపారు. తహసీల్దార్ కూడా జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించారన్నారు. అదేవిధంగా సీసీఎల్ఏ నుంచి కూడా సబ్‌డివిజన్‌లో సమస్యలు లేని భూములను పరిష్కరించాలని 2022 నవంబరు 3న సర్క్యులర్ కూడా ఇచ్చారని తెలిపారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చటం రెవెన్యూ శాఖ తప్పిదమని.. కానీ రెవెన్యూ అధికారులు చేసిన నిర్వాకానికి తాముశిక్ష అనుభవిస్తున్నామని బాధితులు వాపోయారు. ఆరు నెలలుగా సమస్య పరిష్కారం కోసం నిరీక్షిస్తున్నామని, వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని వారు కోరారు. ఇంకా జాప్యం చేసి ఇబ్బందులకు గురి చేస్తే తమకు ఇక ఆత్మహత్యలే శరణ్యమని మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎంపీ, ఎమ్మెల్యే వికారాబాద్‌కు చేసింది ఏమీలేదు -బీజేపీ

వికారాబాద్, : చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వికారాబాద్ ప్రాంతానికి చేసింది ఏమీలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సదానందారెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నో హామీలు ఇచ్చి ఏఒక్కటీ అమలు చేయలేదన్నారు. వికారాబాద్ జిల్లా 80శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉందని రెవెన్యూ లేని అస్తవ్యస్తమైన జిల్లాను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. 33జిల్లాలో వికారాబాద్ జిల్లాకు జరిగిన నష్టం ఏజిల్లాకు జరగలేదన్నారు. జూరాల నుంచి నీటిని తేవాలని నిర్ణయించి ఆ తరువాత శ్రీశైలానికి వెళ్లి 9ఏళ్లు అవుతున్నా జిల్లాకు చుక్కనీరు తీసుకురాలేకపోయారని తెలిపారు. ఎంపీ రంజిత్‌రెడ్డి నీళ్లు వస్తాయని గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు జాతీయ రహదారికి గతంలోనే నిధులు వచ్చాయని, భూ సేకరణ జరుగక వెనక్కి పోయాయని గతంలో చెప్పిన ఎంపీ ఇప్పుడు నిధులు తెచ్చానని చెబుతున్నారన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాండూరులో రూర్బన్ పథకం ద్వారా జినుగుర్తి వద్ద స్కిల్ డెవల్‌పమెంట్ భవనం నిర్మించిందని అయినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన 40శాతం నిధులు అందించక ఆ పనులు అక్కడే ఆగిపోయాయని తెలిపారు. నాగారం వద్ద చెరువు నిర్మాణ పనులు, యాలాల్ వద్ద శివసాగర్ చెరువు చేపడుతామని చెప్పిన



ఇప్పటికీ మాట నిలుపుకోలేక పోయిందన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన ట్రాక్టర్లు కూడా కేంద్ర ప్రభుత్వానివేనని గుర్తించాలన్నారు. వికారాబాద్ అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రూ.100కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ సైతం రాశారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేకు ప్రతిపాదనలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వాత్సల్యా, ఆయూష్మాన్ భారత్ పథకాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

# గిరిజనం గోడు వినే వారే కరువు

బుట్టాయగూడెం: గిరిజనుల అభివృద్ధే ప్రధాన అజెండాగా అర్ధ శతాబ్దం క్రితం నిర్మించిన కేఆర్‌పురం ఐటీడీఏకు ఇన్‌చార్జిల పాలన ఇంకెంత కాల మంటూ గిరిజనులు తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తు న్నారు. నెల లుగా కాలంగా కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ ఆదివాసీ లు గగ్గోలు పెడుతున్నారు. అడపాదడపా ఇన్‌చార్జిలు వచ్చిపోతు న్నా వినతులు తీసుకోవడమేకాని పరిష్కారా లు శూన్యమని వాపోతున్నారు. రెగ్యులర్ ఐఏఎస్‌ను పీవోగా నియమించాలన్న విజ్ఞప్తిని గాలికి వదిలేశారు. ఇప్పటికే రెగ్యులర్ పీవో లేక ఏడు నెలలు దాటింది. ఇదే అంశాన్ని ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు ప్రస్తావించి పీవోను నియమించాలంటూ కోరడం గమనార్హం. ఒకప్పుడు గిరిజనుల అభివృద్ధిలో గిటు రాయిగా నిలిచిన ఐటీడీఏ నేడు పెద్దదిక్కులేక వెలవెల బోతోంది. నెలలు తరబడి ఇన్‌చార్జిల పాలనలో మగ్గిపోతోంది. నెలలు గడుస్తున్నా కొద్ది ఇన్‌చార్జ్‌లు మారుతున్నారే తప్పా రెగ్యులర్ అధికారి మాటే లేదు. ఏడు ఏజెన్సీ మండలాలతో పాటు మైదాన ప్రాంతంలోని లక్షలాది మంది గిరిజనులకు ఏ అభివృద్ధి పథకం కావాలన్నా, సమస్యలు పరిష్కారించబడాలన్నా గిరిజనులు ఇక్కడే దరఖాస్తులు సమర్పించాలి. కొన్ని సంవత్సరాలుగా అధికారులు లేక పేరుకే ఐటీడీఏ అన్నట్టుగా మారింది. ప్రస్తుతం ఇక్కడ కీలక పోస్టులైన పీవో, డీడీ, మేనే జర్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ మరికొన్ని పోస్టుల్లో ఇన్‌చార్జీలే కొనసాగుతున్నారు. చాలాకాలం తర్వాత ఐటీడీఏ కు రెగ్యులర్ పీవోగా ప్రభుత్వం శ్రీనుకు మార్‌ను నియమిం చినా అనతి కాలంలోనే ఆయన



2022 అక్టోబరులో చింతూరు ఐటీడీ ఏకు బదిలీ అయ్యారు. ఇంతవరకు రెగ్యులర్ పీవో రాలేదు. ఏజెన్సీలో మంచినీరు, రోడ్లు, మౌలిక సదుపాయాలు, వాగులు, వంతెనలు, సంక్షేమ పథకాలు అమలు, విద్య, వైద్యం అనేకరకాల సమస్యలు ఉన్నా పరిష్కారానికి నోచుకోవడంలేదని గిరిజనులు వాపోతున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో అనేకమంది నిర్వాసితులుగా మారారు. వీరంతా పునరావాస కాలనీల్లో ఉంటున్నారు. ఆ కాలనీల్లో కనీస సౌకర్యాలు లేవని వారు గగ్గోలు పెడుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. చాలా కాలనీలకు నేటికీ శ్మశాన వాటికలు లేక అవస్థలు పడుతున్నారు. బాధలు చెప్పుకుందామంటే వినే నాథుడే లేడు. ఒకప్పుడు వారం వారం జరిగే గిరిజన దర్బార్ కు వచ్చే గిరిజనులతో కిటకిటలాడే ఐటీడీఏ నేడు జనాలు రాక వెలవెలబోతోంది. ప్రస్తుతం జేసీ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఇన్‌చార్జ్జిల పాలన ఇంకెంతకాలానికి తప్పుతుందోనంటూ ఏజెన్సీ ఆదివాసీలు ఎదురు చూస్తున్నారు.

# చెరువు గట్టుకు శ్మశానం మట్టి



కాళ్ళ, : మంచినీరు చెరువు గట్టు బలోపేతానికి శ్మశాన వాటికలో మట్టిని వాడటంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. కాళ్ళ మండలం పెదఅమిరం గ్రామ పంచాయతీ పరిధిలోని మంచినీటి చెరువుని (అబ్బాయి చెరువు) ఇటీవల పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు చేపట్టారు. దీనికి ఒకపక్క గట్టు బలహీనంగా ఉండ టంతో దాన్ని పటిష్ట పరిచేందుకు పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది. ఇదంతా బాగానే ఉన్నా గట్టు పటిష్ఠానికి శ్మశాన వాటికలోని మట్టి తీసుకురావడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఓ ప్రాంత ప్రజలకు ఇదే నీటిని తాగునీటిగా ఉపయోగిస్తున్నారు. శ్మశాన వాటికలో కళేబరాలు పూడ్చి ఉన్న మట్టి కలుషితమైందని, ఈ మట్టిని ఎలా తెచ్చి పూడుస్తారంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నల్లరేగడి మట్టి అందుబాటులో ఉన్నా దాన్ని ఉపయోగించుకోకుండా అధికార పార్టీలో ఉన్నామన్న అహంకారంతో కాసులకు కక్కుర్తిపడి పాలకవర్గం ఇటు వంటి చర్యలకు పాల్పడిందంటూ మాజీ సర్పంచ్ భర్త ఇల్లా హరిరామకృష్ణ గ్రామానికి చెందిన పడవల మార్క్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాలకవర్గం, సిబ్బంది ఈ పనులను నిలిపివేసి మరో ఘనకార్యానికి ఒడిగట్టారని విమర్శించారు. గ్రామంలో కోనేరు చెరువు ప్రాంతంలో గతంలో ఫిల్డర్ బెడ్స్ నిర్మాణానికి సుమారు రూ.4 లక్షలతో పూడ్చిన మట్టిని ఈ చెరువు గట్టు పటిష్టపరచడానికి ఎటువంటి తీర్మానం,అనుమతులు లేకుండా పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# మాయమవుతున్న పోలవరం కుడికాల్వ గట్టు

పోలవరం: పోలవరం కుడికాల్వ గట్టు రోజురోజుకు తరిగిపోతోంది. గోరంత అనుమతి తీసుకుని కొండంతా తవ్వేస్తున్నారు. వందలాది టిప్పర్లతో మట్టిని తరలిం చేస్తున్నారు. పోలవరం కుడికాల్వ మట్టి, అక్రమ తవ్వకందారులకు కాసులు కురిపిస్తోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అడ్డొచ్చిన అధికారులను నయానో, భయానో బతిమాలో, భయ పెట్టో మట్టిని తరలిస్తున్నారు. తరుగుతున్న గట్టుతో భవిష్యత్‌లో జరిగే ప్రమాదాలపై సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలవరం కుడికాల్వ తవ్వకం ప్రారంభం నాటినుంచి మట్టి అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది. ప్రభుత్వం మారినా, మనుషులు మారారు తప్ప మట్టి తవ్వకాలు ఏ మాత్రం తగ్గలేదు సరికదా మరింత ఎక్కువైంది. దీంతో కుడికాల్వ గట్టు నేడు కుచించు కుపోయింది. ముండూరు, కొప్పులవారిగూడెం, లక్ష్మీపురం, గార్లమడుగు, కవ్వగుంట, వంగూరు, జానంపేట, బి.సింగవరం, అంకన్నగూడెం, కొప్పాక, పెదకడిమి, భోగాపురం మీదుగా దాదాపు 22 కిలోమీటర్ల మేర పోలవరం కుడికాల్వ వెళ్లింది. అన్నిచోట్లా కాల్వ గట్టును చాలావరకు తవ్వేశారు. ప్రతి గ్రామంలోనూ మట్టి అక్రమ తవ్వకందారుల చేతుల్లో గట్టు కరిగిపోయింది. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని కొంతమంది, అనుమతులు ఉన్నాయని చెప్పి మరికొంతమంది అడ్డంగా తవ్వేస్తున్నారు. ఇంకొందరైతే అధికారంలో ఉన్నాం. మాకేంటి అనుమతులు అంటూ అడ్డొచ్చిన వారిపై జులుం చెలా యిస్తూ మట్టిని అమ్మేస్తున్నారు. అనుమ తులు ఉన్నాయని చెప్తున్న కొంతమంది రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ సమయంలో కొన్ని చోట్ల ప్రతిపక్ష నాయకులు అడ్డుకుంటే ఆ సమయంలో అధికారులు తూతూ మంత్రంగా జరిమానా వేసి, వాహనాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సి అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో పోలవరం కుడికాల్వ గట్టు ఎక్కడా.. అని ప్రశ్నించుకోవాల్సిన దుస్థితి



వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొన్నిచోట్ల గట్లు పూర్తిగా మాయమవ్వ డంతో భవిష్యత్‌లో నీటి ప్రవాహ ఉధృతికి గట్టు తెగితే దిగువ ప్రాంతంలోని గ్రామాల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకుని మట్టి అక్రమ తవ్వకాలను నియంత్రించాలని కోరుతున్నారు.

## మహిళా రైతులతోనే వ్యవసాయాభివృద్ధి

జహీరాబాద్, : మహిళా రైతులతోనే వ్యవసాయరంగం అభివృద్ధి చెందుతుందని డీడీఎసబోర్డు డైరెక్టర్ డా.రుక్మిణీరావు పేర్కొన్నారు. ప్రపంచ విత్తనదినోత్సవం సందర్భంగా డీడీఎసలో మహిళారైతులు వివిధరకాల విత్తనాలను ప్రదర్శిం చారు. ఇందులో 26 గ్రామాలకు చెందిన రైతులు 50రకాల విత్తనాలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. ఎక్కువ రకాల విత్తనాలను తీసుకువచ్చిన బిడెకన్నె, గుంజోటీ గ్రామాల మహిళారైతులు చంద్రమ్మ, నర్సమ్మ తదితర రైతులను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డీడీఎసబోర్డు డైరెక్టర్ డా.రుక్మిణీరావు మాట్లా డుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా రైతులు 40 ఏళ్లుగా పాతపంటల విత్తనాలను కాపాడుతున్నారన్నారు. ఈ మహిళారైతుల వద్ద సుమారు 50రకాల పైచిలుకు విత్తనాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తే ఇలాంటివారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో డీడీఎస్ వివిధరకాల కార్యక్రమాలను చేపట్టి దేశవిదేశాల్లో మహిళారైతులకు అరుదైన గౌరవం దక్కేలా కృషి చేశామన్నారు. విత్తనాలను మార్కెట్‌లో విక్రయించడంకంటే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కమ్యూనిటీ సీడ్‌బ్యాంకులను ఏర్పాటు చేయాలని సూచించారు. విత్తనాలకు సంబంధించి శాస్త్రవేత్తలు చేసే పరిశోధనల్లో మహిళారైతులను భాగస్వా మ్యం చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీఎస్ మహిళాసంఘాల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

గద్వాల : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సీడ్ కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లను ఆదేశించారు. సీడ్ పత్తి రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశపు హాలు లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కంపెనీలు, ఆర్గనైజర్లు సమన్వయంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకొని, సంబంధిత శాఖకు అందించాలని చెప్పా రు. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో విత్తనాలు వేస్తారో సమాచారం ఉండాలన్నారు. ఫెయిల్ అయిన సీడ్ వివరాలను ప్రతీ రైతు మొబైల్ ఫోన్‌కు సమాచారం అందించాలని చెప్పారు. ఆర్గనైజర్లు ఒప్పందాలు చేసుకోవాలని, కమిటీ ఏర్పాటు చేసి ఫెయిల్ అయిన విత్తనాలకు సంబంధించి వీడియోగ్రఫీ, ఫొటోలు తీసి రైతులకు ఇవ్వాలని చెప్పా రు. గట్టు, కేటీదొడ్డి మండలాల్లోని పత్తి చేలల్లో పిల్లలతో పని చేయించొద్దని తెలిపారు. సంబంధిత శాఖ తరఫున ఏఈలు సాంకేతిక సహకారం అందిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కంపెనీలు నాణ్యమైన విత్తనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, కాటన్‌సీడ్ ధర పెరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయశాఖ అధికారి గోవింద్‌నాయక్ ఉన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను పకడ్బందీగా పాటి స్తూ సకాలంలో ఎన్నికల పనులను పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అ?ధికారులకు ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్ బుధవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలలో మూడు రోజుల్లో పంపాలన్నారు. జూన్ మాసంలో ఈవీఎం, వీవీప్యాట్లకు ఎఫ్ఎల్‌సీ నిర్వహించాలని చెప్పారు. రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్ఎల్‌సీ పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులతో మాట్లాడుతూ ప్రతీ శనివారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, ఓటరు జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలను వివరించాలన్నారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 49 మంది తొలగించిన ఓటర్లు ఉన్నం దున మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించాలని చెప్పారు. 18 మంది చనిపోయిన వారు ఉన్నందున డెత్ సర్టిఫికెట్లు తీసుకోవాలని, షిఫ్ట్ అయిన వారి ఇంటికి వెళ్లి పక్కాగా వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఫార్మాట్ తయారుచేసి పంచాయితీ సెక్రటరీలకు, సర్పంచులకు పంపించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాములు, సూపరింటెండెంట్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. అందుకోసం ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మూడు ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా వైద్యాధికారులున్న క్యాతూరు, మల్దకల్, మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వీటిని ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను పూర్తి చేసిందని చెప్పారు. ఈ కేంద్రాల్లో ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీ నిర్వహిస్తామని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్,ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, డయాగ్నోస్టిక్, సూక్ష్మపోషక లోపాలు, మూత్రనాళిక ఇన్‌ఫెక్షన్లు తదితర వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామన్నారు. ఈ కేంద్రాలకు మహిళలు వచ్చేలా ఆశ, ఏఎన్‌ఎంలు వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ, డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్, వైద్యులు వృశాలి, స్రవంతి పాల్గొన్నారు.

# రాశీ రేంజు చుక్కల్లోకి..ఇక మనకు చిక్కుతుందా?



తెలుగు-తమిళం-హిందీ భాషల్లో కెరీర్ బండిని సాగిస్తోంది రాశీఖన్నా. మూడు పడవలపై ప్రయాణాన్ని సజావుగా సాగించే ఎత్తుగడలతో ముందుకు వెళుతోంది. కొంతకాలంగా తెలుగు పరిశ్రమకు గ్యాప్ ఇచ్చిన రాశీ తమిళం-హిందీ పరిశ్రమల్ని బ్యాలెన్స్ చేస్తోంది. అయితే దశాబ్దంన్నర కెరీర్‌లో తానేం ఆశించిందో అది రాశీఖన్నా దక్కించుకోగలిగిందా? అంటే అంతా శూన్యమేనని విమర్శలున్నాయి. కత్రిన-కరీనా రేంజు స్టార్ డమ్ సంపాదించకపోయినా కనీసం సమకాలీన నటి సమంత తో అయినా పోటీపడి రేసులో దూసుకెళ్లడంలో రాశీ వెనకబడింది. త్రిష-కాజల్-నయన్ రేంజ్ రాశీకి చిక్కడం అంత సులువు కాదని తేలిపోయింది. ఇలాంటి సమయంలో రాశీఖన్నా బాలీవుడ్ లో వరుస ప్రయోగాలకు శ్రీకారం చుడుతోంది. ఇటీవల రాజ్ అండ్ డీకే ఫర్జీతో రాశీ కి మంచి పేరొచ్చింది.. ఇక పూర్తిగా బాలీవుడ్ కే అంకితమవుతుందా? అంటూ చర్చ సాగింది. తదుపరి సిద్ధార్థ్ మల్హోత్రా నటించిన యోధాలోను అవకాశం అందుకుంది. ఈ చిత్రం అక్టోబర్ 27న విడుదల కానుంది. ఈ యాక్షన్ డ్రామాలో దిశా పటాని - రాశీ ఖన్నా కథానాయికలుగా నటించారు. రాశీకి ఈ చిత్రంలో నటనకు స్కోప్ ఉన్న పాత్రలో అవకాశం దక్కిందా లేదా? అన్నది వేచి చూడాలి. సాగర్ అంబ్రే -పుష్కర్ ఓజా దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారీ యాక్షన్ సాగా. ప్రైమ్ వీడియో -ధర్మ ప్రొడక్షన్స్ -మెంటర్ డిసిపుల్ ఫిల్మ్స్ తో కలిసి అందించిన ఈ చిత్రంలో యోధుడిగా సిద్ధార్థ్ నటన అసాధారణంగా ఉంటుందని టాక్. ఒక కళాకారుడి నుంచి కొత్తగా ఏదైనా బయటికి తేవాలి. యోధా స్క్రిప్ట్ అలాంటి విషయాన్ని బయటకు తెస్తోంది. నాలోంచి నిజంగా కొత్త వెర్షన్ ను బయటకు తెస్తోంది. ప్రేక్షకులు అభిమానుల నుంచి నాకు లభిస్తున్న ప్రేమ అద్భుతం. యోధాతో వారికి కావాల్సినది అందించేందుకు సిద్ధంగా ఉన్నాను. ఇంకా వేచి ఉండలేను... అని సిధ్ ఎమోషనల్ అయ్యారు. మరోవైపు రాశీ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఔట్ సైడర్స్ కి ధర్మ ప్రొడక్షన్స్ అవకాశాలు కల్పించదు అనేది అపోహ మాత్రమేనని రాశీఖన్నా ఇంతకుముందు కరణ్ ని తాజా చాటింగ్ సెషన్ లో రాశీ వెనకేసుకొచ్చింది. కొందరికి మాత్రమే ధర్మ కథానాయికగా ఛాన్సుంటుందని నేను అనుకున్నాను. బయటి నుంచి వచ్చేవాళ్లు ఇలాంటి సినిమాలను తీయడం అంత ఈజీ అని అనుకోలేను. కాబట్టి నేను ఈ చిత్రంలో ఉన్నాను అనే వాస్తవం ఇతరులకు డోర్స్ తెరుస్తుంది. ధర్మ చిత్రంలో భాగం కావడానికి బ్యాక్ గ్రౌండ్ అవసరం లేదు. నైపుణ్యం కోసం చాలా కష్టపడండి. మీ ప్రతిభను కొట్టిపారేయలేం అని రాశీ చెప్పింది.

# భోళా శంకర్.. అంత డిమాండ్ చేస్తున్నారా?



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళా శంకర్ మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా పూర్తి చేసే పనిలో దర్శకుడు మెహర్ ఉన్నారు. ఓ వైపు డబ్బింగ్ కార్యక్రమాలు కూడా చేసేస్తున్నారు. ఆగష్టు 11న రిలీజ్ చేయడానికి ప్లానింగ్ జరుగుతోంది. అయితే తమిళ్ హిట్ మూవీ వేదాళంకి రీమేక్ గా ఈ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ కి జోడీగా తమన్నా నటిస్తోంది. కీర్తి సురేష్ చిరంజీవి చెల్లెలు పాత్రలో కనిపించబోతోంది. ఇప్పటికే ఈ సినిమాకి సంబందించిన ఇంటరెస్టింగ్ విజువల్స్ అన్ని మెగాస్టార్ లీక్ చేశారు. ఈ సినిమాని అనిల్ సుంకర భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఏజెంట్ లాంటి డిజాస్టర్ తర్వాత అనిల్ సుంకర నుంచి రాబోతున్న సినిమా ఇదే కావడం విశేషం. వాల్తేర్ వీరయ్య లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత మెగాస్టార్ నుంచి రాబోయే సినిమా కావడంతో దీనిపై హైప్ గట్టిగానే ఉంది. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి డిమాండ్ ఉంది. అయితే మెగాస్టార్ ఇమేజ్ వాల్తేర్ వీరయ్య సక్సెస్ ను దృష్టిలో ఉంచుకొని భోళా శంకర్ మూవీ నైజాం రైట్స్ కోసం ఏకంగా 32 కోట్లు అనిల్ సున్కర్ డిమాండ్ చేస్తున్నారంట.వాల్తేర్ వీరయ్య సక్సెస్ అందుకొని ఏకంగా 32 కోట్లు నైజాంలో కలెక్ట్ చేసింది. ఈ నేపథ్యంలో భోళా శంకర్ రైట్స్ కోసం అదే రేట్ ని కోట్ చేస్తున్నారు. అయితే ఈ మూవీ రీమేక్ చిత్రంగా వస్తూ ఉండటంతో ప్రేక్షకులలో అంత క్యూరియాసిటీ లేదు. ఒక్క మెగాస్టార్ చిరంజీవి అనే ఇమేజ్ తప్ప వేదాళం స్టోరీ కూడా అంత దమ్మున్న సబ్జెక్ట్ అయితే కాదని బయ్యర్ల ఫీలింగ్. అందుకే అనిల్ సుంకర డిమాండ్ చేసినంత ఇవ్వడానికి ఎవరూ ఆసక్తి చూపించడం లేదనే టాక్ వినిపిస్తోంది. ఏజెంట్ ఫెయిల్యూర్ కారణంగా చాలా మంది బయ్యర్లు నష్టపోయారు. ఇప్పుడు అనిల్ సుంకర భోళా శంకర్ సినిమాతోనే వారి నష్టాలు తిరిగి చెల్లించాలి. లేదంటే వారు అడిగిన రేటుకి ఇవ్వాలి. మరి దీనిలో ఏ నిర్ణయానికి నిర్మాత అనిల్ ఓటు వేస్తారో చూడాలి.

# డేంజర్ జోన్ లో పూజా హెగ్డే కెరీర్..!



మాస్క్‌తో వెండితెరకు పరిచయమై తెలుగులో ఒక లైలా కోసం సినిమాతో పరిచయమైన భామ పూజా హెగ్డే ఆ తర్వాత వరుణ్ తేజ్ మొదటి సినిమా ముకుందలో ఛాన్స్ అందుకుంది. తెలుగులో చేసిన రెండు సినిమాలు ఆకట్టుకోలేక పోవడంతో పూజా హెగ్దే మీద ఐరన్ లెగ్ ముద్ర వేశారు. అదే టైం లో బాలీవుడ్ లో హృతిక్ రోషన్ కి జోడీగా చేసిన మొహంజోదారో సినిమా కూడా ఫ్లాప్ అవడంతో అమ్మడి మీద విపరీతమైన నెగిటివిటీ వచ్చేసింది. ఆ టైం లోనే హరీష్ శంకర్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన దువ్వాడ జగన్నాథం సినిమా అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ అవడంతో పూజా బేబ్ కి లక్ కలిసి వచ్చింది. డీజే నుంచి అవకాశాల విషయంలో వెనక్కి తిరిగి చూసుకోని పూజా హెగ్దే వరుస స్టార్ సినిమాలు చేస్తూ వచ్చింది. సినిమాల్లో తన గ్లామర్ షోతో మెప్పిస్తూ వస్తున్న అమ్మడికి మళ్లీ టాలీవుడ్ లో డేంజర్ బెల్స్ మోగుతున్నట్టు తెలుస్తుంది. టాలీవుడ్ లో పూజా బేబీ కెరీర్ దాదాపు ముగిసినట్టే అనిపిస్తుంది. చేతిలో మహేష్ గుంటూరు కారం సినిమా మాత్రమే ఉంది. ఆ సినిమా నుంచి కూడా అమ్మడు ఎగ్జిట్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారంలో పూజా హెగ్దే కొనసాగుతుందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. మహేష్ సినిమా తర్వాత కూడా అమ్మడికి మరో స్టార్ ఛాన్స్ ఏది రాలేదు. అంతేకాదు అవకాశాల కోసం రెమ్యునరేషన్ తగ్గిస్తానని చెప్పినా కూడా పూజా ని ఎవరు పట్టించుకోవట్లేదని తెలుస్తుంది. రీసెంట్ గా ఒక స్టార్ హీరో సినిమా ఆఫర్ చేతిదాకా వచ్చి చేజారినట్టు టాక్. అది అలా జరగడం వెనుక రీజన్ ఏంటో తెలియదు కానీ ప్రస్తుతం టాలీవుడ్ లో పూజా హెగ్దేకి బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. పోనీ బాలీవుడ్ లో ఏమైనా కెరీర్ ఆశాజనకంగా ఉందా అంటే అక్కడ ఇంకా సక్సెస్ కోసం ఫైట్ కొనసాగిస్తూనే ఉంది పూజా హెగ్దే. లాస్ట్ ఇయర్ వరకు సూపర్ ఫాం లో ఉన్న బుట్ట బొమ్మ కెరీర్ సడెన్ గా ఇలా డైలమాలో పడటం అందరిని షాక్ అయ్యేలా చేస్తుంది. అందుకే ఇప్పుడు ఎలాంటి సినిమా అయినా చేస్తానని అంటుంది. ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు కూడా తాను రెడీ అంటుంది పూజా హెగ్దే. మహేష్ గుంటూరు కారం తర్వాత అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తాయా లేదా అన్నది చూడాలి.

# విజయ్ బర్త్ డే స్పెషల్.. లియో ఫస్ట్ లుక్



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ నటిస్తున్న తాజా చిత్రం లియో. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం విజయ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు స్టన్నింగ్ అప్‌డేట్ అందించారు. లియో ఫస్ట్ లుక్ లాంఛ్ చేశారు. విజయ్ సుత్తె పట్టుకొని యాక్షన్ మూడ్‌లో స్టిల్ గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. తాజా లుక్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తుంది. మేకర్స్ ఇప్పటికే లియో నుంచి ఫస్ట్ సాంగ్ నా రెడీ సాంగ్ ప్రోమోను విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ ప్రాజెక్టులో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన లియో టైటిల్ ప్రోమో గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో తెలుగు, తమిళ ప్రేక్షకులకు సుపరిచితుడైన యాక్షన్ కింగ్ అర్జున్, బాలీవుడ్ యాక్టర్ సంజయ్‌దత్, ప్రియా ఆనంద్, మలయాళ నటి శాంతి మాయాదేవి, మన్సూర్ అలీఖాన్, గౌతమ్ వాసు దేవ్‌మీనన్, మిస్కిన్, మాథ్యూ థామస్, సాండీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబర్ 19న లియో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ చిత్రాన్ని సెవెన్ స్క్రీన్ స్టూడియోపై నిర్మిస్తున్నారు. లియోకు లోకేశ్ కనగరాజ్, రత్నకుమార్, ధీరజ్ వైడీ సంభాషణలు సమకూరుస్తున్నారు. మాస్టర్ తర్వాత విజయ్, లోకేశ్ కనగరాజ్ కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడంతో లియోపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# 'భారతీయుడు 2' లో డింపుల్ హయతి



హీరోయిన్గా అరంగేట్రం చేసినా అగ్ర హీరోల సరసన నటించినా ఆశించిన విజయాల్ని దక్కించుకోలేకపోయింది డింపుల్ హయాథీ. కానీ ఎనర్జిటిక్ డ్యాన్సర్ గా పెర్ఫామర్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఐటెం సాంగ్స్తో ఆకట్టుకునే ఛామ్ డింపుల్ కి అదనపు అస్సెట్. డింపుల్ హయాతి ఇటీవల ఇండస్ట్రీలో ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించింది. ఇంతలోనే ఊహించని అవకాశం. తాజా ఆఫర్ డింపుల్ కి బిగ్ బ్రేక్ కానుందని టాక్ వినిపిస్తోంది. విశ్వనటుడు కమల్ హాసన్ - శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ చిత్రం భారతీయుడు 2 (ఇండియన్ 2)లో డింపుల్ జాక్ పాట్ కొట్టేసిందని తెలిసింది. భారీ అంచనాలు ఉన్న పాన్ ఇండియన్ మూవీలో ప్రత్యేక పాట కోసం ఆమెను ఎంపిక చేసినట్లు పుకారు షికార్ చేస్తోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడనప్పటికీ డింపుల్ ఎనర్జీ డ్యాన్సింగ్ ప్రతిభపై శంకర్ కి ఆసక్తి ఉందని తెలుస్తోంది. దర్శకుడు శంకర్ నుంచి తెలుగమ్మాయి అవకాశం అందుకుంటోంది అంటే అది పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారుతోంది. ఈ వార్త ఆమె అభిమానులలో పరిశ్రమ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తించింది. ఊహాగానాలు నిజమైతే డింపుల్ హయాతి జాక్ పాట్ కొట్టేందుకు ఆస్కారం లేకపోలేదు. ఇండియన్ 2 వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ లో పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేసే అవకాశం ఆమె కెరీర్ను కొత్త శిఖరాలకు చేర్చగలదు. సినీ ప్రపంచంలోకి హయతి ప్రయాణం 'గల్ఫ్' అనే చిత్రంతో ప్రారంభమైంది. నటిగా ఆరంగేట్రమే ఆకట్టుకుంది. అయితే హరీష్ దర్శకత్వం వహించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో స్పెషల్ సాంగ్ ఆమెకు మరింత పేరు తెచ్చిపెట్టింది. 'అందాల ఆరబోత'తో చెలరేగడం తో ఓవర్ నైట్ సంచలనంగా మారింది. హయతి హిందీ చిత్రం 'అత్రంగి రే'తో బాలీవుడ్లోకి అడుగుపెట్టింది. నటిగా తన బహుముఖ ప్రజ్ఞను చాటుకుంది. 'వీరమై వాగై సూడుమ్'తో కోలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. రవితేజతో 'ఖిలాడీ' ఫ్లాప్. తర్వాత రామ బాణం పరాజయాన్ని మిగిల్చిం.

# బంగార్రాజు డైరెక్టర్‌తో చిరంజీవి సినిమా..!



సోగ్గాడే చిన్ని నాయనా, బంగార్రాజు సినిమాలతో డైరెక్టర్‌గా మంచి బ్రేక్ అందుకున్నాడు యువ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కురసాల ఈ యువ దర్శకుడి కొత్త సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి తో కళ్యాణ్ కృష్ణ సినిమా చేయబోతున్నాడన్న వార్త ఇప్పుడు మరోసారి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. అయితే చిరంజీవితో చేయబోయే సినిమాకు ప్రసన్న కుమార్ బెజవాడ కథనందిస్తుండగా.. కళ్యాణ్ కృష్ణ దర్శకత్వం వహించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయని ఓ వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. ముందుగా వచ్చిన అప్‌డేట్ ప్రకారం చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్‌పై ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రకటన త్వరలోనే ఉండబోతుందట. ఇదిలా ఉంటే చిరంజీవి బింబిసార డైరెక్టర్ వశిష్టతో ఓ సినిమా చేయనున్నాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com